

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
శుక్రవారం | 01 డిసెంబర్ 2023 | www.navatelangana.com

గూడెంలో మందకొడిగా పోలింగ్

- 4 గంటల తరువాత పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు



6లో...

మొదటి ఓటు సీపీఐ(ఎం)కు వేసిన కవల సోదరులు



2లో...



ఓటెత్తలే..!



- 2018తో పోల్చితే ఈసారి తక్కువే..! • ఓటర్లు పెరిగినా పోలింగ్ తగ్గడంపై చర్చ
- ఎవరికి అనుకూలం..? ఎవరికి ప్రతికూలం..??
- 2018లో 91.6%..ఇప్పుడు 70% పైన..
- రాత్రి 8 తర్వాత కూడా కొనసాగుతున్న పోలింగ్
- ఎన్నికల సమయంలోనూ కొనసాగిన పంపకాలు
- 3వ తేదీన ఫలితాలు...'సర్వే'త్రా ఉత్కంఠ





నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సాధారణ ఎన్నికల్లో కీలక ఘట్టమైన పోలింగ్ గురువారం ముగిసింది. దాదాపు రెండు నెలలుగా ఎన్నికల హడావుడి నెలకొంది. ఓటర్ల తీర్పు ఈవీఎంలలో నిక్షిప్తమై ఉంది. 3వ తేదీ ఫలితాలపై 'సర్వే'త్రా ఉత్కంఠ నెలకొంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈసారి పోలింగ్ గతంతో పోల్చితే సుమారు పదిశాతానికి పైగా తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాత్రి పొద్దుపోయే వరకు క్యూలైన్‌లలో పలుచోట్ల ఓటర్లు బారులు తీరి ఉన్నారు. రాత్రి 8.30 గంటల వరకు అందిన సమాచారం ప్రకారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 70శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సాయంత్రం 5 గంటల వరకు 66.40% మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఖమ్మం జిల్లాలో 73.77% పోలింగ్ నమోదు అయింది. ఇది మరో పదిశాతం వరకు పెరగవచ్చని భావిస్తున్నారు.

2018తో పోల్చితే 15శాతానికి పైగా తగ్గే చాన్స్...

2018 సంవత్సరం నాటి ఎన్నికలతో పోల్చితే ఈసారి 15శాతం వరకు పోలింగ్ తగ్గే అవకాశం కనిపిస్తోంది. నాడు ఉమ్మడి జిల్లాలో 91.6% ఓటింగ్ నమోదైతే ఇప్పుడు 70 శాతం మాత్రమే నమోదైంది. అయితే ఇంకా పలు సెంటర్లలో పోలింగ్ కొనసాగుతూనే ఉంది. రాత్రి పది గంటల వరకు కొనసాగే అవకాశం ఉంది. 2018లో అత్యధికంగా పాలేరులో 99.9% పోలింగ్ నమోదు కాగా ఇప్పుడు 71.13%, మధిరలో నాడు 97.9% కాగా ఇప్పుడు 76.30%, ఖమ్మంలో 77.7% ఉండగా నేడు 65.27%, పినపాక 90.5% ఉండగా ఇప్పుడు 65.02%, ఇల్లెందు నాడు 89.6 నేడు 65.19%, కొత్తగూడెం నాడు 90.5%, నేడు 64.73%, అశ్వారావుపేట

మిగతా 2లో...

ఈ బయ్యారంలో ఉద్రిక్తత

- తనను అడ్డుకున్నారని బీఆర్ఎస్
- ఎమ్మెల్యే అభ్యర్థి రేగా ఫిర్యాదు

నవతెలంగాణ-పినపాక

పినపాక మండల వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కానీ ఈ బయ్యారం పోలింగ్ స్టేషన్ పరిధిలో సాయంత్రం 3.30 గంటల సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు పోలింగ్ కేంద్రానికి వచ్చే ప్రయత్నం చేయడంతో కేంద్రబలగాలు, సిఆర్పిఎఫ్ బలగాలు ఆయనను ఆపే ప్రయత్నం చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని ముందే సూచనలు ఉన్నాయని ఆగాలని వారు ఆయనకు సూచించారు. తాను ఎమ్మెల్యే అభ్యర్థిని కచ్చితంగా పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించాలని, తనను ఆపే అధికారం లేదని జిల్లా ఎస్పీతో రేగా ఫోన్‌లో మాట్లాడారు. ఈ లోగా సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ సతీష్ కూడా తనకు సహకరించలేదని ఈలోగా స్థానిక అల్లరి మూకలు తన కారుపై దాడికి ప్రయత్నం చేశారని దానిని ఆపడంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారని రేగా తెలియజేశారు. ఈలోగా అక్కడికి చేరుకున్న డీఎస్పి రాఘవేంద్రరావు స్థానిక మూకలను చదరగొట్టి రేగాను పోలింగ్ కేంద్రానికి తీసుకుని వెళ్లారు. అనంతరం ఆయన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి



అక్కడ పరిస్థితులను స్థానిక బీఆర్ఎస్ నాయకులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ఎస్సై సతీష్, సిఆర్పిఎఫ్ సిబ్బందిపై ఈ బయ్యారం పోలీస్ స్టేషన్‌లో ఆయన ఫిర్యాదు చేశారు. ఎన్నికల కమిషనర్‌కు సైతం ఈ విషయం ఫిర్యాదు చేస్తామని రేగా తెలిపారు.

తుపాకీ కను సైగన ఎన్నికలు పూర్తి

- అడవులను జల్లెడ పట్టిన పోలీస్ యంత్రాంగం
- బాగా పెరిగిన ఓటింగ్ శాతం

నవతెలంగాణ- చర్ల



మండల వ్యాప్తంగా గురువారం జరిగిన సార్వత్రిక ఎన్నికలు తుపాకీ కనుసైగలో ప్రశాంతంగా ముగిసాయి. మండల వ్యాప్తంగా ఉన్న 36 సమస్యత్మక పోలింగ్ కేంద్రాలకు గాను ఉంజుపల్లి, తిప్పాపురం, పెద్దమిడి షిలేరు, దానవైపేట, సత్యానారాయణపురం, దేవరపల్లి గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలు అత్యంత సమస్యత్మకంగా చెప్పవచ్చు. ఆయా సమస్యాత్మక కేంద్రాలను పోలీసులు డేగకన్నుతో భద్రత కల్పించడంలో పోలీసులు ఎంతో విజయం సాధించారని చెప్పవచ్చు.

అడవులను జల్లెడ పట్టిన భద్రతాబలగాలు : సార్వత్రిక ఎన్నికలను దృశ్య భద్రాచలం భారీగా అడవులను జల్లెడ పట్టాయి. మావోయిస్టులు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికిని పోలీసు బలగాలు కట్టుదిట్టమైన భద్రత కల్పించడం వలన మండల వ్యాప్తంగా 31236 ఓట్లు ఉండగా 26170 ఓట్లు పోల్ అవడం జరిగింది. 83.78 శాతం పోలింగ్ జరిగింది. 36 పోలింగ్ స్టేషన్లకు గాను కొయ్యూరు -88.41, సుబ్బం పేట 89.50, కొత్తూరు -91.33, ఉప్పరిగుడెం - 86.44, రాళ్ల గూడెం -87.32, మామిడిగూడెం -1: 81.64, మామిడిగూడెం -2: 88.21, దేవరపల్లి -85.14, ఉజుపల్లి-90.87, చర్ల- 1: 79.60, చర్ల-2 :83.31, దోశిల్లపల్లి-84.67, రైస్ పేట-76.85, చర్ల-3:74.93 ,చర్ల-4:71.65,చర్ల-5:70.51 ,చర్ల-6:71.53 , తెగడ-81.92 , కలివేరు-89.89, గొమ్ముగూడెం-85.93, పెద్దపల్లి-91.57, సత్యానారాయణపురం-78.67, గొంపల్లి-84.77 , చింతకుంట-88.97, జి.పులిబోయినపల్లి-89.27, లింగాపురం-83.61, కొత్తపల్లి-91.60 , పెద్ద మిడిసిలేరు- 1: 84.11, పెద్ద మిడిసి లేరు-2 : 85.30, తిప్పాపురం-78.83, ధానవాయి పేట-86.59,కుదునూరు-92.30, చింతగుప్ప-89.49 చొప్పున పర్సంటేజ్ నమోదు అయింది.



మొదటి ఓటు సీపీఐ(ఎం)కు వేసిన కవల సోదరులు

నవతెలంగాణ-వైరాటౌన్

ఓటు హక్కు వినియోగం గురించి యువతలో అవగాహన పెరుగుతుంది. గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైరా మున్సిపాలిటీలోని పలువురు నూతన ఓటర్లు ఉత్సాహంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వైరా పట్టణానికి చెందిన కవల సోదరులు జివి.రోహన్, జివి.రోషన్ తమ మొదటి ఓటు హక్కును వినియోగించుకున్నారు. తమ మొదటి ఓటును ఈవీఎంలో మొదటి నెంబర్ సీపీఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రం సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు వేశామని తెలపడం విశేషం.



పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన నామా

నవతెలంగాణ-వైరాటౌన్

వైరా పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, ప్రస్తుత ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్‌తో కలిసి పరిశీలించారు. వైరా నియోజకవర్గంలోని వైరా, కొణిజర్ల, ఏన్కూర్, జూలూరుపాడు, కారేపల్లి మండలాల్లో ఉదయం ఏడు గంటల నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తమ ఓటు నమోదు చేసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉదయం 8 గంటల నుంచి బారులు తీరారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు 66.20 శాతం ఓటు నమోదు చేసుకున్నారు. వైరా ప్రభుత్వ పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రామదాసు నాయక్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వైరాలో పోలింగ్ సరళిని సిపిఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రం, అభ్యర్థులు టిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్ లాల్, కాంగ్రెస్ అభ్యర్థి మాలోత్ రామదాసు నాయక్ పరిశీలించి ఓట్లను అభ్యర్థించారు. నియోజకవర్గంలోని 257 పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. పోలింగ్ కేంద్రాలను ఏసిపి రెహమాన్ పరిశీలించారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి పాఠశాల పోలింగ్ బూతుల వద్ద రాజకీయ పార్టీల ఏజెంట్లు ఓటర్లకు పార్టీ గుర్తులు చూపిస్తున్నారని స్వల్ప ఘర్షణ చోటుచేసుకుంది. పోలీసుల జోక్యంతో వివాదం సద్దుమణిగింది.

ప్రశాంతంగా పోలింగ్

- **సీతారాంపురం, పేరుపల్లిలో ఈవీఎంల మొరాయింపు**
- **కారేపల్లిలో కాంగ్రెస్ బీఆర్ఎస్ మధ్య వాగ్వివాదం**
- **గాదెపాడులో సమయం దాటిన తగ్గని క్యూ లైన్**
- **ఓటుకు నోటులో నేతల చేతివాటం**
- **మొఖం చాటేసిన నాయకులు**

నవతెలంగాణ-కారేపల్లి/ ముదిగొండ/ తల్లాడ

అసెంబ్లీ పోలింగ్ పక్రియ కారేపల్లి మండలంలో గురువారం ప్రశాంతంగా ముగిసింది. మందకోడిగా ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నంకు ఊపందుకుంది. మధ్యాహ్నం సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు క్యూకట్టారు. మండల కేంద్రమైన కారేపల్లిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. కారేపల్లి గ్రామపంచాయతీ సిబ్బంది పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వర్తించుకుంటూ కాంగ్రెస్ కు ప్రచారం చేస్తున్నారని పోలింగ్ కేంద్రంలోకి బీఆర్ఎస్ కార్యకర్తలు దూసుకవచ్చారు. పోలింగ్ రిటర్నింగ్ అధికారికి పిర్యాదు చేశారు. దీనిపై పంచాయతీ సిబ్బందికి, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్యవాగ్వివాదం జరిగింది. పంచాయతీ సిబ్బంది ప్రచారం చేసినట్లు ఆధారం చూపితే వారిపై చర్యలు తీసుకుంటామని రిటర్నింగ్ అధికారి తెల్పటంతో బీఆర్ఎస్ కార్యకర్తలు శాంతించారు. వైరా బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ పోలింగ్ కేంద్రాల పరిశీలనకు కారేపల్లిరాగా వారితో పాటు బీఆర్ఎస్ కార్యకర్తలు పోలింగ్ కేంద్రం రావటంతో కాంగ్రెస్ కార్యకర్తలు అభ్యంతరం తెలిపారు. దీంతో పోలీసులు జోక్యం చేసుకోని పోలింగ్ కేంద్రం నుండి ఇరువర్గాల కార్యకర్తలు అందరిని బయటకు పంపారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు కలియతిరిగి సమస్యాత్మాక గ్రామాల్లో నిఘా పెట్టి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బంద్‌బస్తు నిర్వహించారు. కారేపల్లి ఉన్న ఏకైక ట్రాన్స్‌జెండర్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. గాదెపాడులో పోలింగ్ సమయం సాయంత్రం 5 గంటల ముగిసిన పోలింగ్ కేంద్రం ఓటర్లు భారీ క్యూ దర్శనమిచ్చింది. గ్రామస్తులు చేను పనులు ముగించుకోని ఓటింగ్‌కు రావటంతో ఈ పరిస్థితి కనపించింది.



ముదిగొండలో...



కారేపల్లిలో...

ఈవీఎంల మొరాయింపుతో అంతరాయం

సీతారాంపురం, పేరుపల్లి పోలింగ్ కేంద్రాలలోఈవీఎంలు మొరాయి ంచటంతో పోలింగ్‌కు అంతరాయం కల్గింది. సీతారాంపురం కేంద్రంలో మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఈవీ ప్యాడ్ మొరాయించింది. గుర్తించిన అధికారులు వెంటనే కొత్త ఈవీ ప్యాడ్‌ను మార్చి ఎన్నిక పక్రియను యధావిధిగా కొనసాగించారు. పేరుపల్లిలోని బూత్ నెం.20లోని ఈవీఎం 82 శాతం పోలింగ్ అయిన అనంతరం మొరాయించింది. దీంతో అధికారులు కొత్త ఈవీఎంను అమర్చి పోలింగ్‌ను కొనసాగించారు. దీంతో అరగంట పోలింగ్ నిలిచిపోయింది.



కారేపల్లిలో...

ఓటుకు నోటులో నేతల చేతివాటం

ఓటుకు నోటు ఇవ్వటంలో కొందరు నేతలు చేతివాటం చూపారంటూ ఓటర్లు ఆరోపణలు, నిలదీతలు మండలంలో చోటుచేసుకున్నాయి. అభ్యర్థులు ఓటుకు రూ.వేయి చొప్పున పంపితే నాయకులు మాత్రం రూ.500 ఇచ్చారని, కొందరికి అసలు ఇవ్వలేదంటూ ఓటర్లు బహిరంగంగా ఆరోపణలు చేస్తూ నిలదీస్తున్నారు. మా బజారులో రాత్రి 2 గంటల వరకు నిద్రపోకుండా ఉన్నాము. మాకు పైసా పంచలేదంటూ ఓటర్లు ఆక్రోశం వెళ్లగక్కారు. నోటు అందని ఓటర్లు ఎక్కడ నిలదీస్తారో అని ప్రధాన పార్టీల నాయకులు పోలింగ్ కేంద్రాల వద్దకు రాకుండా ముఖం చాటేశారు.

పోలింగ్ సరళిని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్

కారేపల్లి మండలంలో పోలింగ్ సరళిని పరిశీలించటానికి వైరా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పరిస్థితిని బీఆర్ఎస్ నాయకులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలోని ఈవీఎం బూత్‌ల వద్ద వెలుతురు సరిగా లేదని దీంతో గుర్తులు మిషన్‌పై కనిపించటం లేదని ఆక్షేపించారు. వెలుతురు ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.

అప్పాయిగూడెం పోలింగ్ కేంద్రంలో వృద్ధురాలిని బాగున్నావా అవ్వ అని పలుకరించగా బాగున్నా.. అయ్యా నాకు ఇల్లు రాలేదయ్యా అంటూ చెప్పింది. ఈసారి ఇల్లు ఇస్తా అవ్వ అని మదన్‌లాల్ హామీ ఇచ్చారు.

ముదిగొండలో పోలింగ్ ప్రశాంతం

అత్యధిక పోలింగ్ మల్లన్నపాలెం, చిరుమర్రి

ముదిగొండ : మధిర శాసనసభ స్థానానికి గురువారం జరిగిన ఎన్నికల పోలింగ్ మండలంలో ప్రశాంతంగా జరిగింది. మండలంలోని 25 పంచాయతీలలో పరిధిలో 55 బూత్ కేంద్రాల ద్వారా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ దఫా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు పెద్దగా ఆసక్తి చూపుకపోవటం గమనార్హం. గ్రామపంచాయతీ సిబ్బంది, వృద్ధాప్య ఓటర్లకు వీల్ చైర్ ద్వారా సేవలందించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలో మల్లన్నపాలెంలో అత్యధికంగా 94% పోలింగ్ నమోదయింది. చిరుమర్రిలో 90% పోలింగ్ జరిగింది. పోలింగ్ కేంద్రాల వద్ద వైద్యశాఖ, ఆశ, ఐకెపి, పంచాయతీ, సిబ్బంది, బిఎల్వోలు, పంచాయతీ కార్యదర్శులు సేవలందించారు.



తల్లాడలో...



తల్లాడలో...

తల్లాడలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

తల్లాడ : తల్లాడ మండలంలో గురువారం నిర్వహించిన సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పురుష ఓటర్లు 22,529, మహిళలు 23,217, మొత్తం ఓటర్లు 45,747 కు గాను ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య, కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మట్టరాగమయి, తల్లాడ ఓటింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. తల్లాడ లోని 21, 22 బూత్‌లలో సాయంత్రం 5:30 వరకు ఓటింగ్ కొనసాగింది. ఐదు గంటలకు గేట్లు బంద్ చేసి క్యూలో ఉన్నవారికి ఓటు వేసే అవకాశాన్ని కల్పించారు.

ఓటెత్తలే..!

(మొదటిపేజీ తరువాయి)

నాడు 97.8 నేడు 71.84%, భద్రాచలం నాడు 87.3 నేడు 67.03%, భద్రాద్రి కొత్తగూడెం వ్యాప్తంగా 66.40%, వైరా నాడు 94.2, నేడు 79.20%, సత్తుపల్లి 95.9% నేడు 79.09% ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 73.77% పోలింగ్ నమోదైంది. నాడు 91శాతం నమోదైన పోలింగ్ నేడు 70శాతానికి పైగానే నమోదవడం చర్చనీయాంశంగా మారింది. ఓటర్ల సంఖ్య నాటితో పోల్చితే ఇప్పుడు పెరిగినా పోలింగ్ తగ్గడం మరో చర్చకు దారితీసింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పది నియోజకవర్గాల్లో 2018లో 17,94,032 మంది ఓటర్లు ఉండగా 16,43,112 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. అంటే 91.6% పోలింగ్ నాడు నమోదైంది. నేడు ఉమ్మడి జిల్లాలో 21,83,235 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 70శాతానికి పైన ఓటింగ్ కొనసాగుతోంది.

ఓటర్లు పెరిగినా తగ్గిన పోలింగ్‌పై చర్చ

ఓటర్లు పెరిగినా పోలింగ్ తగ్గడంపై చర్చ కొనసాగుతోంది. ఓటర్లు ఎంతో ఆసక్తిగా ఓటుహక్కు నమోదు చేసుకున్నారు. 2018తో పోల్చితే 3.91 లక్షల



మంది అదనంగా ఓటుహక్కు పొందారు. కానీ పోలింగ్ విషయంలో మాత్రం అదే స్థాయిలో ఆసక్తి చూపలేదని గణాంకాలను బట్టి తెలుస్తోంది. ఈ తగ్గిన పోలింగ్ ఎవరికి అనుకూలం? ఎవరికి ప్రతికూలం? అనే విషయంలో రకరకాల చర్చలు సాగుతున్నాయి. సాధారణంగా పోలింగ్ శాతం తగ్గితే అధికార పార్టీకి అనుకూలంగా తీర్పు వస్తుందని భావిస్తారు. కానీ ఓటింగ్ సరళిని బట్టి చూస్తే ఆ పరిస్థితి కనిపించడం లేదు. 'చాపకింద నీరులా..' కాంగ్రెస్ ఓటింగ్ నమోదైందనే చర్చ నడుస్తోంది. మరోవైపు ఎగ్జిట్‌పోల్స్ సైతం కాంగ్రెస్‌కు 7 స్థానాలు పక్కగా చూపుతున్నాయి. మరో మూడు స్థానాల్లో నెక్ టూ నెక్ పోటీ ఉండవచ్చని తెలుపుతున్నాయి. 'సర్వే'త్రా నెలకొన్న ఉత్కంఠకు ఆదివారం నాటితో తెరపడనుంది. ఫలితాలు ఏ పార్టీకి అనుకూలం...ఏ పార్టీకి ప్రతికూలం అనే విషయం తేటతెల్లం కానుంది.

చెదురుమదురు ఘటనల మినహా పోలింగ్ ప్రశాంతం...

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెద్దగా చర్చనీయాంశమైన ఘటనలేవీ చోటుచేసుకోకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగియడంపై అధికారయంత్రాంగం ఊపిరి తీసుకుంది. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఎన్నికల అధికారులు వీపీ గౌతమ్, ప్రియాంకా అలా, సీపీ విష్ణుఎస్ వారియర్, ఎస్పీ డాక్టర్ వినీత్ పర్యవేక్షణలో చెదురుమదురు ఘటనల మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. కొన్నిచోట్ల ఈవీఎంలు మొరాయించిన వెంటనే ఈసీఐఎల్ పర్యవేక్షక ఇంజినీర్లు వాటిని సరిచేసి పోలింగ్ కొనసాగించారు. కొందరు అధికారులు అత్యుత్సాహం చూపించినట్లు తెలుస్తోంది. తిరుమలాయపాలెం మండలం బీరోలు సెక్రటరీ వెంకటరమణ ఓటర్లను ఓ పార్టీకి ఓటేయాల్సిందిగా చెబుతున్నారని ఓటర్లు ఆరోపించడం వివాదానికి దారితీసింది. సత్తుపల్లి మండలం సత్యంపేట గ్రామంలో ఓటు వేయకుండా గ్రామస్తులు బహిష్కరించారు. ఖమ్మం రూరల్ మండలం ఆరెంపులలో ఈవీఎం కింద పడి మొరాయించింది. అప్పటికే 70శాతం పోలింగ్ పూర్తయింది. కారేపల్లి మండలం సీతారాంపురంలో వీవీ ప్యాట్ మొరాయించింది. చిన్నపాటి ఘటనల మినహా ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయి. పలుచోట్ల ఎన్నికల సమయంలోనూ నగదు పంపకాలు కొనసాగాయి. పోలీసులు చూసీచూడనట్లే వ్యవహరించారు.

ఇల్లందులో ఎన్నికలు ప్రశాంతం







4గంటల వరకు 65.2శాతం పోలింగ్

నవతెలంగాణ-ఇల్లందు

అసెంబ్లీ ఎన్నికలు ఇల్లందు నియోజకవర్గంలో గురువారం ప్రశాంతంగా ముగిశాయి. సమస్యాత్మక నియోజకవర్గం అయినందున ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటలవరకే పోలింగ్ నిర్వహించారు. ఉదయం 7 నుండి 11 గంటల వరకు కేవలం 24.50 శాతం పోలింగ్ జరిగింది. ఒంటి గంటకు 38.35 శాతం, మధ్యాహ్నం 3 గంటల వరకు 56.91, 4గంటల వరకు 65.2శాతం పోలింగ్ జరిగింది. ఉదయం మందకోడిగా జరిగిన పోలింగ్ మధ్యాహ్నం నుండి పుంజుకొంది. నాలుగు గంటలకు పోలింగ్ బూత్‌లకు తాళం వేసిన అనంతరం అప్పటికే లోపల ఉన్నవారి ఓటింగ్ ఇంకా జరుగుతోంది. దీంతో దీనికంటే ఓటింగ్ శాతం కొద్దిగా పెరిగే అవకాశం ఉంది. నియోజకవర్గం మొత్తం 241 పోలింగ్ కేంద్రాలు ఓటర్లు 2లక్షల 19వేల, 569 మంది ఉన్నారు. మండలంలో 78వేల 510 మంది ఓటర్లు ఉన్నారు. 86 పోలింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేశారు. మెయిన్ రోడ్ ఉన్నత పాఠశాలలో దివ్యాంగులకు, సుభాస్ నగర్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యువజనులకు, స్టేషన్ బస్తీ మండల పరిషత్ పాఠశాలలో మహిళలకు ప్రత్యేకంగా పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. అన్ని పోలింగ్ బూతుల్లో వికలాంగులు, వృద్ధులను, అనారోగ్యంతో ఉన్న వారిని సిబ్బంది వీల్ చైర్‌లో తీసుకొచ్చి ఓటు వేయించారు. బూత్‌ల వద్దకు ఓటర్లు వాహనాల్లో వచ్చినా, 5, 10మంది గుమిగూడినా పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించారని ప్రజలంటున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియ పట్టణం, మండలంలోని బూత్‌లను సందర్శించారు. పార్టీ శ్రేణులతో మాట్లాడి ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియ, జెడ్‌పి చైర్మన్ కోరం, మున్సిపల్ చైర్మన్ డివి

సార్వత్రిక ఎన్నికల్లో టేకులపల్లి మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, జెడ్‌పి చైర్మన్ కోరం కనకయ్య ఓటు హక్కు వినియోగించుకోగా పట్టణంలోని మెయిన్ రోడ్ హైస్కూల్‌లో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

డబ్బులు పంచలేదని నిరసనలు..

పట్టణంలోని వార్డుల్లో బుధవారం బీఆర్ఎస్ శ్రేణులు డబ్బులు పంచినట్లు తెలిసింది. బాధ్యతలు స్థానిక కౌన్సిలర్లకు అప్పగించినట్లు సమాచారం. కొన్ని వార్డుల్లో అసలు పంచకపోవడం, మరి కొన్ని వార్డుల్లో సగం మందికి పంచడం జరిగినట్లు తెలిసింది. దీంతో ఓటుకు డబ్బులు అందని కొందరు మధ్యాహ్నం వరకు ఓటు వేయలేదు. డబ్బులు ఇస్తేనే ఓటు వేస్తాం. కొందరికి ఇచ్చి మాకు ఎందుకు ఇవ్వలేదని అన్నారు. 6,13,16,17 వార్డుల ఓటర్లు ఏకంగా బీఆర్ఎస్ పార్టీ నేతల ఇండ్ల వద్ద నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న కొందరు కౌన్సిలర్లు చేరుకొని అక్కడికి డబ్బులు వస్తే 2గంటకల్లా డబ్బులు తెచ్చిస్తాం లేకపోతే లేదని తెలిపారు. ఈలోపు అక్కడికి పోలీసులు వచ్చి ఓటర్లను బయటకు పంపారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ జానిపాషా ఇంట్లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, హరిప్రియ భర్త హరిసింగ్‌లు ఉన్నట్లు తెలియడంతో ఓటర్లు అక్కడికి వెళ్లారు. దీంతో వారు ఓటర్లను సముదాయించి పంపారు.



చంద్రుగొండ మండల వ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతం

నవతెలంగాణ-చంద్రుగొండ

మండల వ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతంగా సాగాయి. ఉదయం 7 గంటల నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పోలింగ్ బూతుల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంచారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పోలింగ్ స్టేషన్‌ల వద్ద ప్రాథమిక వైద్య కేంద్రాలను ఏర్పాటు చేశారు. కొన్ని పోలింగ్ కేంద్రాలలో సరైన వెలుతురు లేక ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరికొన్ని బూతులలో ఓటింగ్ శాతం తగ్గిందని తెలుస్తుంది. చాలా చోట్ల సాయంత్రం నాలుగు గంటల తర్వాత ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు వచ్చారు. అధికారులు గేట్లను మూసివేయడంతో నిరాశగా వెనుతిరిగారు. గట్టి భద్రత మధ్య ఈవీఎంలను అధికారులు తరలించారు.




ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ పార్లమెంట్ సభ్యులు మీడియం బాబురావు

ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

నవతెలంగాణ భద్రాచలం రూరల్

రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుని ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా వినియోగించుకోవాలని మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మీడియం బాబురావు కోరారు. అసెంబ్లీ ఎన్నికలలో తన ఓటును భద్రాచలం పట్టణంలోని నన్నపనేని మోహన్ హైస్కూల్ పోలింగ్ స్టేషన్ లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పాటు మన భవిష్యత్తు నిర్ణయించే ఓటుని నోటుకో మద్యనీకో తనక



పెట్టవద్దని కోరారు. విద్యావంతులు అధికంగా ఉన్న ప్రాంతాలలో పోలింగ్ తగ్గటం దురదృష్టకరమైన సంఘటనని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్నికల రోజును సెలవు దినంగా పాటించి ఇంటికి పరిమితం అవ్వటమో లేక వ్యక్తిగత కార్యక్రమాలలో నిమగ్నవటం తప్పుడు చర్యని కచ్చితంగా ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకొని రాజ్యాంగం కల్పించిన హక్కుని సద్వినియోగపరచు కోవాలని ఆయన కోరారు.



ఖమ్మంలో ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న కలెక్టర్



మదిర : ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న భట్టి విక్రమార్క



ఖమ్మంలో ఎన్నికల ఓటింగ్‌ను పరిశీలిస్తున్న సీపీఐ(ఎం) నేతలు



ఖమ్మంలో ఓటు వేసిన పువ్వాడ నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

నవతెలంగాణ-కూసుమంచి

మండలంలోని రాజుపేట గ్రామంలోని బూత్ నెంబర్ 227లో తన ఓటు హక్కును బీఆర్ఎస్ పార్టీ పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి వినియోగించుకున్నారు. ఆయన సతీమణి విజయమ్మ కుమార్తె దీప్తిలు కూడా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

కల్లూరు : మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కో కమిటీ వైస్ చైర్మెన్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తమ ఓటు హక్కును సొంత గ్రామమైన నారాయణ పురంలో గురువారం ఉదయం ఏడు గంటలకే పోలింగ్ బూత్ చేరుకొని పొంగులేటి దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు సంబంధించిన పోలింగ్ జరుగు తుందని, ఓటు హక్కు కలిగిన వారందరూ తమకు సేవ చేసే వారికి ఓటు వేసి గెలిపిం చాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకో వాలన్నారు. వారితోపాటు మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్య నారాయణరెడ్డి, కాటేపల్లి కిరణ్ తదితరులున్నారు.

మధిర : మధిర బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్ రాజు తన సొంత గ్రామం వైరా మండలం కోష్టాల గ్రామంలో గురువారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్య వాదులు ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించు కోవాలని, యువత రాజకీయాల్లోకి రావాలి అన్నారు.

మధిర: మధిర పట్టణంలోని సుందరయ్య నగర్‌లో పాత రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన 179 పోలింగ్ బూత్‌లో గురువారం కాంగ్రెస్ పార్టీ మధిర ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క, ఆయన సతీమణి నందిని విక్రమార్క, కుమారుడు సూర్య విక్రమాదిత్యలు కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు.

సత్తుపల్లి : సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గురువారం స్థానిక బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కుటుంబ సభ్యులతో కలిసి తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7గంటలకు కల్లా సండ్ర కుటుంబ సభ్యులతో పాఠశాలకు చేరుకున్నారు. పాఠశాలలోని పోలింగ్ బూత్ నెంబరు 193లో ఆయనతో పాటు ఆయన సతీమణి మహాలక్ష్మి, కుమారులు భార్గవ్, తేజ ఓటుహక్కును వినియోగించుకున్నారు.

పాతసెంటర్ యూపీఎస్‌లో ఓటేసిన కాంగ్రెస్ అభ్యర్థి మట్టా రాగమయి

సత్తుపల్లి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాతసెంటరు యూపీఎస్‌లోని 225 పోలింగ్ బూత్‌లో ఓటుహక్కును వినియోగించుకున్నారు.

ఖమ్మంలో ఓటేసిన సీపీఐ(ఎం) అభ్యర్థి మాచర్ల భారతి

సత్తుపల్లి అసెంబ్లీ స్థానం నుంచి సీపీఐ(ఎం) తరపున పోటీచేసిన మాచర్ల భారతి ఖమ్మంలోని బూడిదంపాడు ట్రాన్స్‌కో డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ నెంబరు 72లో భర్త మాచర్ల గోపాల్, పిల్లలు స్ఫూర్తి, సుమైత్రిలతో కలిసి ఓటుహక్కును వినియోగించుకున్నారు.

ఖమ్మం : నగరంలోని శాంతినగర్ స్కూల్ పోలింగ్ కేంద్రంలో పోలీస్ కమిషనర్ దంపతులు విష్ణు ఎస్.వారియర్, హృదయ మేనాన్‌తో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరూ తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యానికి ఓటుహక్కు వజ్రాయుధం అని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి వచ్చే వారు నిబంధనలు పాటించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుగడానికి సహకారించాలని కోరారు.

ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ తన ఓటు హక్కును గురువారం వినియోగించుకున్నారు. ఖమ్మం హార్వెస్ట్ స్కూల్ పోలింగ్ బూత్లో పువ్వాడ అజయ్ కుమార్తో పాటు సతీమణి వసంతలక్ష్మి, తనయుడు పువ్వాడ నరేన్, కోడలు అపర్ణలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం పువ్వాడ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. గొల్లగూడెం బూత్లో తుమ్మల దంపతులు తోలి ఓటు వేశారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లా డుతూ తెలంగాణలో 'ప్రజాస్వామిక ప్రభుత్వం లేదని, అవినీతి అరాచక పాలన సాగుతోం దన్నారు. ఉమ్మడి జిల్లాలో పదికి పది స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించనుందని తెలిపారు.

సీపీఐ(ఎం) ఖమ్మం అభ్యర్థి యర్రా శ్రీకాంత్ తన ఓటు హక్కును గురువారం వినియోగించు కున్నారు. ఖమ్మం నగరంలోని సెయింట్ జోసెఫ్ స్కూల్లోని పోలింగ్ బూతులో యర్రా శ్రీకాంత్ దంపతులు ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కార్మికులు, పేద ప్రజలు సీపీఐ(ఎం) పక్షాన ఉన్నారని, అవినీతి అరాచక పాలనలో ప్రజలు విసుగుచెందారని, తెలంగాణ ప్రజలు మార్పు కోరుతున్నారన్నారు. అదేవిధంగా ఖమ్మం ఎన్ఎస్‌పీ క్యాంప్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ జూనియర్ బాలికల కాలేజిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, వై. విక్రం, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ తదితరులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

వైరాటౌన్ : మాలోత్ రాందాస్ నాయక్ గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైరా అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 201 పోలింగ్ బూతులో ఓటు వేశారు. అనంతరం వైరాలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు.





























ఓటింగ్ సరళని పరిశీలించిన సీపీఐ(ఎం) అభ్యర్థి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-కూసుమంచి

మండలంలో గురువారం మండలంలో ఓటింగ్ సరళనిని సీపీఐ(ఎం) పాలేరు నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం పరిశీలించారు. ఈ క్రమంలో కూసుమంచి, పాలేరు, మల్లేపల్లి, గట్టుసింగారం, నేలపట్ల, తదితర గ్రామాలలో తమ్మినేని పర్యటించి జరుగుతున్న ఎన్నికల పోలింగ్ పనితీరును పరిశీలించారు. అనంతరం సీపీఐ(ఎం) కార్యకర్తలను కష్టపడి పనిచేయాలని, మంచి ఫలితాలు రాబోతున్నాయని కార్యకర్తలను అభినందించారు.

పోలింగ్ సరళిని పరిశీలించిన 'పాలడుగు'

నవతెలంగాణ-మధిర



తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మధిర నియోజకవర్గంలో పలుచోట్ల దెందుకూరు గ్రామంలో, పట్టణంలో పలు పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఎన్నికల సరళినీ సీపీఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ కచ్చితంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యం. సాయిబాబు, శీలం నరసింహారావు, మద్దాల ప్రభాకర్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి జిల్లాలో 66.40 శాతం పోలింగ్







నవతెలంగాణ-పాల్వంచ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో గురువారం జరిగిన శాసనసభ ఎన్నికల్లో ప్రశాంతంగా ముగిశాయి. పోలింగ్ సాయంత్రం ఏడు గంటల వరకు జిల్లాలో 66.40 శాతం పోలింగ్ నమోదయింది. ఇంకా కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సరళి కొనసాగుతుంది. అధికారులు 70శాతం పోలింగ్ జరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. నియోజకవర్గాల వారీగా చూస్తే నియోజవర్గంలో పినపాక నియోజకవర్గంలో 65.02, ఇల్లందు నియోజకవర్గంలో 65.19, కొత్తగూడెం నియోజక వర్గంలో 64.73, అశ్వారావుపేట నియోజకవర్గంలో 71.84, భద్రాచలం నియోజకవర్గంలో 67.03శాతం ఓటింగ్ నమోదయింది. అత్యధికంగా అశ్వరావుపేట నియోజకవర్గంలో 71.84శాతం ఓటింగు, స్వల్పంగా కొత్తగూడెంలోని 64.73శాతం ఓటింగ్ నమోదయ్యాయి. తొలుత జిల్లా వ్యాప్తంగా మందకోడిగా ప్రారంభమైన ఓటింగ్ క్రమేపించుకుంది. ఓటింగు ఏడు గంటలకు ప్రారంభమై రెండు గంటల అనంతరం 9 గంటల ప్రాంతంలో జిల్లా పోలింగ్ శాతం 8.33శాతం ఓటింగ్ జరిగింది. 11 గంటలకు 22.04శాతం, మధ్యాహ్నం ఒంటి గంటకు 39.14, మూడు గంటలకు 58.39 శాతం పోలింగ్ నమోదయింది. భద్రాచలం నియోజకవర్గంలోని చర్ల, దుమ్ముగూడెం ప్రాంతంలో భారీ బందోబస్తు మధ్య ఎన్నికలు జరిగాయి. గత రాత్రి మావోయిస్టులు వాహనాలను దగ్ధం చేయడంతో కొంత బయానక వాతావరణం నెలకొన్నప్పటికీ పోలీస్ ప్రతిష్ట బందోబస్తు నడుమ ఎన్నికలను మాత్రం సజావుగా నిర్వహించారు. కొత్తగూడెం నియోజకవర్గంలోనీ ప్రాంతాల్లో ఓటర్లు ఓటు వేయడానికి నిరాకరించారు. రాజకీయ నాయకులు ఓట్ల కోసం డబ్బులు ఇవ్వలేదని నాయకులకు మాత్రం డబ్బులిచ్చి కొనుక్కుంటారని మేమెందుకు ఓట్లు వెయ్యాలని పాల్వంచ పరిధిలోని మంచి కంటి నగర్, పాలకోయ తండా ఓటర్లు సుజాతనగర్ మండలంలోని పాత సర్వారం ప్రాంతంలో పలు గ్రామాల్లో మధ్యాహ్నం వరకు ఓట్లను వేయకుండా నిరసన తెలిపారు. పోలింగ్ సలడిని పరిశీలించేందుకు వెళ్లిన స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావును గ్రామస్తులు అడ్డుకొని నిలదీశారు. ఎస్పీ వినీత్ పాల్వంచ పరిధిలోని గొట్టాయిగూడెం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలింగ్ సరళిని పరిశీలించారు.



ఓటు హక్కు వినియోగించుకున్న సీపీఐ(ఎం) అభ్యర్థి పుల్లయ్య

నవతెలంగాణ-దుమ్ముగూడెం

భద్రాచలం అసెంబ్లీ స్థానానికి సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న కారం పుల్లయ్య తన స్వగ్రామమైన మారాయిగూడెంలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. గురువారం ఉదయం ఆయన సతీమణి చంద్రమ్మతో కలసి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన 132 పోలింగ్ బూత్‌లో ఓటు వేశారు. ప్రతి ఒక్కరూ ఓటు అనే ఆయుధాన్ని నిర్భయంగా వినియోగించుకోవచ్చని అన్నారు. నోటుతో ఓటు కోసం వచ్చే రాజకీయ పార్టీలను చైతన్యంతో ఓడించాలి అని అన్నారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజల కోసం పని చేసే సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్ధిగా తనను ఆదరించి గెలిపించాలి అన్నారు. మండలంలో జరుగుతున్న ఎన్నికల సరళిని ఆయన పలు పోలింగ్ బూత్‌ల వద్దకు వెళ్లి పరిశీలించడంతో పాటు పోలీస్టేషన్‌కు వెళ్లి పోలింగ్ సమాచారాన్ని తెలుసుకున్నారు.

స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్

- స్ట్రాంగ్ రూమ్ వద్ద మూడంచెల పటిష్ట భద్రత



నవతెలంగాణ-పాల్వంచ

పోలింగ్ ప్రక్రియ ముగింపు తదుపరి ఆయా నిజవర్గాల రిసెప్షన్ కేంద్రాల నుండి పోలింగ్ మెటీరియల్ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు తరలింపు ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక అలా పరిశీలించారు. గురువారం రాత్రి అనుబోస్ ఇంజినీరింగ్ కళాశాలకు ఐదు నియోజకవర్గాల ఈవిఎంలు స్ట్రాంగ్ రూములో అత్యంత భద్రత మధ్య భద్రపరచనున్నట్లు చెప్పారు. సీసీ టీవీలు ఏర్పాటు ద్వారా పర్యవేక్షణ చేయానున్నట్లు చెప్పారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద మూడంచెల పటిష్ట భద్రత ఉంటుందని చెప్పారు. అపరిచిత వ్యక్తులను పరిసరాల్లో అనుమతించరని చెప్పారు. డిసెంబర్ 3వ తేదీన ఓట్లు లెక్కింపు ప్రక్రియ పఉంటుందని చెప్పారు. లెక్కింపు ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు.



ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



నవతెలంగాణ-బూర్గంపాడు

మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో గురువారం ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయి. తహశీల్దార్ తిరుమలచారి పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మండల వ్యాప్తంగా మొత్తం 57 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఓటర్లు తమ హక్కును నమోదు చేసేందుకు పురుషులు, మహిళలతో భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రొసీడింగ్ అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రాల్లో పీవోతో పాటు ముగ్గురు ఓపివోలు సిబ్బంది పాల్గొన్నారు. వికలాంగులకు, వృద్ధులకు వీల్ చైర్లు సహాయంతో తరలించారు. రాష్ట్ర వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉండటంతో ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్ఐ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అదనపు పోలీసు బలగాలను ఏర్పాటు చేయడంతో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోలేదు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఉదయం నుంచి అక్కడక్కడ చిన్న చిన్న సంఘటనలు జరిగినప్పటికీ మండల వ్యాప్తంగా ప్రశాంతంగా పోలింగ్‌లో ఓటర్లు పాల్గొన్నారు. 250 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. అదేవిధంగా బూర్గంపాడు మండలంలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను ఎస్పీ డాక్టర్ వినీత్ సందర్శించారు. పోలీసులకు సూచనలు సలహాలు అందజేశారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు



నవతెలంగాణ-అశ్వారావుపేట

ప్రజాసంఘాలు బలపరిచిన సీపీఐ(ఎం) అభ్యర్థి అర్జున్ రావు పిట్టలతో కుటుంబ సభ్యులు గురువారం జరిగిన పోలింగ్‌లో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 161వ పోలింగ్ కేంద్రంలో అర్జున్ రావు, ఆయన సతీమణి ధనలక్ష్మి, తనయుడు కార్తీక్, 163వ, పోలింగ్ కేంద్రంలో కూతురు స్రవంతిలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



పాల్వంచ : కొత్తగూడెం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులతో పాత పాల్వంచలో ప్రభుత్వ పాఠ శాలలోలోని పోలింగ్ బూత్ లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్



కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని ఇందిరా ప్రియదర్శిని పాఠశాల, పాల్వంచ మండలం, సిల్ క్యాంపస్, నవభారత్ ఎదురుగా 72వ పోలింగ్ కేంద్రంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక అలా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఉదయం 11 గంటల వరకు 22.04 శాతం నమోదైనట్లు చెప్పారు. జిల్లాలో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైనదని చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతున్నట్లు చెప్పారు. ఉదయం నుంచే ఓటర్ల చైతన్యం వెల్లివిరుస్తున్నదని అధిక సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరి ఉన్నారని చెప్పారు. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా ఓటు హక్కు వేసుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే సమయం ఉన్నదని, ఓటర్లు సమయం మించిపోయే వరకు వేచి ఉండకుండా ముందస్తుగానే పోలింగ్ కేంద్రాలకు విచ్చేసి వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె సూచించారు.

ములకలపల్లి : తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలకు గాను గురువారం మండలంలోని మాదారం గ్రామంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ, మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు ఓటు హక్కు వినియోగించుకున్నారు.





ఇల్లందు : అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో సీపీఐ(ఎం) నేతలు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, విశేష కృషి చేశారు. గత 30 రోజులుగా వివిధ రకాల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎన్నికల సందర్భంగా గురు వారం ఓటర్లను కలుసుకొని ఓటు ప్రాధాన్యతను వివరించారు. అనంతరం సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అబ్దుల్ నబీ, సిఐటీయు జిల్లా నాయకురాలు ఎస్కెచ్ సుల్తానాలు 21 ఏరియాలోని పోలింగ్ బూత్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. సిఐటీయు రాష్ట్ర కమిటీ సభ్యులు కూకట్ల శంకర్ దంపతులు బర్లపెంట పోలింగ్ బూత్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. నాయకులు ఆలేటే కిరణ్, రాజమౌళి, హరిలాల్, నాగయ్య కాంతమ్మ, మమత జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలోని పోలింగ్ బూత్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి ఎండి అబ్బాస్, జై బున్ని, సోమ సుజాత, సోమ కృష్ణ, బోస్, వజ్జ సురేష్‌లు సంజయ్ నగర్ కాలనీలోని మండల పరిషత్ పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

కుటుంబ సమేతంగా ఓటు వినియోగించుకున్న భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థులు

- పోలింగ్ స్టేషన్‌లో మొదటి ఓటును వేసిన సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

భద్రాచలం నియోజకవర్గంలో ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. సీపీఐ(ఎం) పార్టీ నుండి పోటీ చేస్తున్న కారం పుల్లయ్య తన భార్య చంద్రమ్మతో కలిసి దుమ్ముగూడెం మండలం మారాయిగూడెం పోలీస్ స్టేషన్ వద్ద మొదటి ఓటును వేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శాసనసభ్యులు పొదెం వీరయ్య తన భార్య, కుమారుడుతో కలిసి భద్రాచలం పట్టణంలో ఓటు హక్కును వినియోగించుకోగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకటరావు సతీసమేతంగా వచ్చి పట్టణంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇటు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కుంజ ధర్మ సైతం కుమార్తె శాంతి, కుమారుడు సంతోష్‌తో కలిసి తన ఓటు హక్కుని వినియోగించుకున్నారు. మూడో తారీకు జరిగే కౌంటింగ్‌లో కచ్చితంగా గెలుపు తమదేనని ఎవరికి వారే ధీమా వ్యక్తం చేశారు. అనంతరం పట్టణంలోని 40 పోలింగ్ స్టేషన్లను సందర్శించి పోలింగ్ సరళని పరిశీలించారు.

గూడెంలో మందకొడిగా పోలింగ్

- 4 గంటల తరువాత పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు
- అవగాహన కల్పించడంలో అధికారులు విఫలం
- తిరిగి వెళ్లిన ప్రజలు
- కనిపించని యువ ఓటర్లు జాడ







నవతెలంగాణ-కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఓటింగ్ ఉదయం నుండి మందకొడిగా సాగినట్లు తెలుస్తుంది. సాయంత్రం 4 గంటలకు నమోదైన ఓటింగ్ శాతాన్ని పట్టి చూస్తే ఈ సారి ఎన్నికల్లో ఓటర్ల పూర్తిస్థాయిలో ఓటు హక్కు వినియోగించుకోలేక పోయారని తెలుస్తుంది. జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా జరిగినప్పటికీ ఓటర్లు పూర్తిస్థాయిలో తమ ఓటు హక్కును సద్వినియోగించుకోలేదని తెలుస్తుంది. ఓటింగ్ శాతాన్ని పట్టి చూస్తే పోలింగ్ సాధారణంగా నమోదు అయింది. గ్రామీణ ప్రాంతాలకంటే పట్టణ ప్రాంతంలో ఓటర్లు ఓటు వేసేందుకు ముందుకు రాలేదని తెలస్తుంది. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ సమయం ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో ఓటర్లు నిర్ణీత సమయంలో రాలేదు. 4 గంటల సమయానికి పోలింగ్ కేంద్రంలోపుల ఉన్న ప్రతి ఓటర్ని ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఎన్నికల అధికారులు అవకాశం కల్పించారు. మధ్యాహ్నం నుండి ఓటర్లు పోలీంగ్ బూత్‌లకు తరలిరావడం కనిపించింది. ఓటింగ్ సమయం ముగిసే నాలుగు గంటల సమయానికి బారులు తీరి ఉన్నారు. ఉదయం ఏడు గంటల నుండి 11 గంటల వరకు పోలింగ్ మందకొడిగా సాగింది. సామాన్య, మధ్య తరగతి ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టణంలో విద్యా వంతులు, ఉద్యోగ ఓటర్లు తమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోలేదని తెలుస్తుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ సమయం అని అధికారులు ప్రచారం నిర్వహించినప్పటికీ ఓటర్లు పెడచెవిన పెట్టినట్లు చెప్పవచ్చు. నాలుగు గంటల తర్వాత ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆలస్యంగా పోలింగ్ కేంద్రాలకు ప్రజలు తరలి రావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. 2018 ఎన్నికల్లో సైతం ఇదే తరహ ఓటింగ్ సమయాన్ని ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. ఆనాడు కొంత మంది ఓటర్లు వెనుతిరిగి వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. అయినప్పటికీ ఈసారి కూడా ఇదే తీరు పునరావృతం కావడం పట్ల ఓటర్లలో ఏమాత్రం చైతన్యం కలగలేదని, నిర్ణీత సమయంలో ఓటు వినియోగించుకోలేక పోవడానికి ప్రభుత్వ యంత్రాంగమే కారణమని తెలుస్తుంది. పూర్తిస్థాయిలో అవగాహన కల్పించకపోవడం అధికారులతో పాటు, రాజకీయ పార్టీలు కూడా విఫలమయ్యాయని అర్థమవుతుంది. జిల్లాలో పోలింగ్ శాతం తక్కువగా నమోదు కావడం, నాలుగు గంటల తర్వాత ఓటు వేసేందుకు ప్రజలు పోలింగ్ కేంద్రాలకు కదలడాన్ని పట్టి చూస్తే ఎన్నికల పట్ల ప్రజల్లో నిరుత్సాహం ఉన్నట్టు కనిపిస్తుంది. ఎన్నికల నిర్వహణ తీరుపై వారికి నిరుత్సాహం ఉన్నట్లు కనిపిస్తుంది. డబ్బు, మద్యం పంపకాలు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఎన్నికల కమిషన్ విధించిన నిబంధనలు ఏ పోలింగ్ కేంద్రం వద్ద కూడా సక్రమంగా కనిపించలేదు. పోలింగ్ కేంద్రాలకు వంద మీటర్ల దూరంలో వాహనాలను నిలిపివేయాల్సి ఉన్నప్పటికీ పోలింగ్ కేంద్రాలకు సమీపంలోనే వాహనాలు నిలపడం, ఓటు వేసిన తర్వాత కొంత మంది పోలింగ్ కేంద్రాల వద్ద చేరి చిట్ చాట్ పెట్టడం కనిపించంది. దీన్ని పట్టి చూస్తే పగడ్బందిగా ఎన్నికల నిర్వహణ జరగలేదని తెలుస్తుంది. కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద అధికార పార్టీకి చెందిన నాయకులు బహిరంగంగా ఓటర్లకు నగదు పంపిణీ చేయడం కనిపించింది. కాగ కొత్తగా ఓటు హక్కు కోసం నమోదుచేసుకున్న యువ ఓటర్లు ఉత్సహంగా పాల్గొంటారని ఊహించినప్పటికీ వారి జాడ ఎక్కడా కనిపించలేదు.

ఓటు హక్కు వినియోగించుకున్న తాళ్ళూరి పంచాక్షరయ్య



నవతెలంగాణ-బూర్గంపాడు

తాళ్ళూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ తాళ్ళూరి పంచాక్షరయ్య తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. గురువారం బూర్గంపాడు మండలం ఇరవెండిలో కుటుంబ సభ్యులతో కలిసి పోలింగ్ కేంద్రానికి వచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు వల్లూరిపల్లి వంశీకృష్ణ దంపతులతో పాటు ఓటు వేశారు.



పోలీస్ పహారా నడుమ ముగిసిన ఎన్నికలు

- ఎన్నికల సరళిని పరీశీలించిన అబ్జర్వర్ గణేషన్
- కీలక ఘట్టం ముగియడంతో ఊపిరి పీల్చుకున్న పోలీసులు
- మండలంలో 86.3 శాతం ఓటింగ్ నమోదు

నవతెలంగాణ-దుమ్ముగూడెం

అసెంబ్లీ ఎన్నికల్లో అత్యంత కీలక ఘట్టమైన ఎన్నికల పక్రియ పోలీస్ పహారా పడుమ గురువారం ప్రశాతంగా ముగిసింది. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన ఎన్నికలు సాయంత్ర నాలుగు గంటలతో ముగిశాయి. మండలంలో 38 వేల ఓటర్లు ఉండగా 86.3 శాతం మంది ఓటర్లు తమ ఓటును ఈవిఎంలలో నిర్లిప్తం చేశారు. ఉదయం ఎనిమిది గంటల నుండే ఓటర్లు బారులు తీరి గంటల కొద్దీ నిరీక్షిస్తూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సింగవరం పోలింగ్ కేంద్రం ఓటర్ల అత్యధికంగా ఉండడంతో ఓటర్లు ఎండలో గంటల కొద్దీ నిరీక్షిస్తూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొత్తగా ఓటు వచ్చిన ఓటర్లు సంతోషంతో వారి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆర్లగూడెం ఆశ్రమ పాఠశాలలో మూడు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో కొంత మంది ఓటర్లు పత్తి చేలల్లో రూర్చొని సహపంక్తి బోజనాలు చేశారు. మండలంలో జరుగుతున్న ఎన్నికల సరళిని ఎన్నికల అబ్జర్వర్ గణేషన్ 12 పోలింగ్ కేంద్రాలలో పరిశీలించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంలో ఎన్నికల వేళ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ దోమల రమేష్ ఆధ్వర్యంలో సుమారు 450 మంది కేంద్ర బలగాలతో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల వేళ మావోయిస్టులు చత్తీష్‌ఘడ్, చర్ల మండలాలలో చెదురు మదురు ఘటనలకు పాలంపడుతున్నప్పటికి ఎన్నికల ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఎన్నికల సరళిని ఏఈఆర్ఓ పి.చంద్రశేఖర్ పర్యవేక్షించారు.



ఓటు హక్కును వినియోగించుకున్న ఎడవల్లి కృష్ణ దంపతులు

నవతెలంగాణ-పాల్వంచ

పాల్వంచ న్యూ మునిసిపాలిటీ బిల్డింగ్ నందు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ, సుశీల, కోడలు నవత ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజలందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, నియోజక వర్గ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఓటును వేయాలని సూచించారు.

అస్తవ్యస్తంగా పడేరు పంచాయతీ ఓట్లు

- ఓటర్లకు డబ్బులు ఇవ్వలేదని పలుచోట్ల రాజకీయ పార్టీలతో వాగ్వాదాలు



నవతెలంగాణ-మణుగూరు

మణుగూరు మండలం పగిడేరు పంచాయతీ పరిధిలో ఓట్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఖమ్మం తోగు, బుగ్గ, బుడుగుల గ్రామాలు కలిపి బుగ్గ పంచాయతీలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేశారు. 356 ఓటర్లకు గాను 57 ఓట్లు పగిడేరు పంచాయతీలో ఉన్నాయి. బుగ్గ వెళ్లి ఓట్లు వేసేందుకు పగిడేరు పంచాయతీ నుంచి 57 మంది ఓటర్లు నానా అవస్థలు పడ్డారు. బుగ్గ పంచాయతీ నుండి 19 మంది పగిడేరు పంచాయతీకి ఓట్లు వేసేందుకు రావాల్సి వచ్చింది. దీని కారణంగా అటవీ ప్రాంతం నుంచి ఓట్లు వేసేందుకు ప్రజలు రావడానికి ఇబ్బందులు పడ్డారు. పగిడేరు, శాంతినగర్, గొల్లకొత్తూరు నుండి సుమారు 900 ఓట్లు మోట్లగుడంలో ఉన్నాయి. ఇది సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉండడంతో ప్రజలు ఓట్లు వేసేందుకు ఇబ్బందులు పడ్డారు. నడవడానికి కూడా అవకాశాలు లేని మోట్ల గూడెం గ్రామానికి ఓటు వేసేందుకు వెళ్లే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏ గ్రామంలో ఓట్లు అందుబాటులో ఉన్న పోలింగ్ కేంద్రాలకు ఓట్లు కేటాయించినట్లయితే ఇన్ని ఇబ్బందులు వచ్చేవి కావని ప్రజలు ప్రజా ప్రతినిధులు తెలిపారు. బుగ్గ పంచాయతీ నుండి 19 ఓట్లు మోట్లగూడెం శాంతినగర్ బూతులలో ఉన్నాయి. దీని కారణంగా ఆదివాసులు ఓట్ల కోసం ఎంతో ప్రయాసలతో వచ్చారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని సేసగిరి నగర్, రాజుపేట గ్రామాలలో స్థానిక మహిళలు ఓటర్లు స్థానిక రాజకీయ పార్టీ నాయకులు డబ్బులు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి పంపిణీ చేయలేదని దాచుకున్నారని ఆరోపణ చేశారు. దీంతో ఆయా గ్రామాల్లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. కొన్ని గ్రామాల్లో ఓటు వేయమని ప్రజలు మురాయించారు. చివరికి ప్రశాంతంగా ఓటు సాగేందుకు ప్రజలు సహకరించారు.

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



నవతెలంగాణ-జూలూరుపాడు

అసెంబ్లీ ఎన్నికల్లో అత్యంత కీలక ఘట్టంమైన ఓటింగ్ చదురు మదురు ఘటనల మినహా జూలూరుపాడు మండలంలో ప్రశాంతంగా ముగిసింది. మండల ప్రజలు తమ తీర్పును ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. ఎన్నికల సంఘం పోలింగ్ కోసం విస్తృత ఏర్పాటు చేసింది. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేకమైన దృష్టి సాధించింది. మండలంలో ఉదయం 7 గంటల నుండి ప్రజలు ఓట్లు వేయడానికి పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లలో బారులు తీరారు. మండలంలో సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కార్యక్రమం పూర్తయింది. ఈ సమయంలో క్యూలైన్లో ఉన్న ఓటర్లందరికి అధికారులు ఓట్లు వేసే అవకాశం కల్పించారు. మండలంలో 82శాతం పోలింగ్ నమోదయిందని అధికారులు తెలిపారు. వైరా నియోజకవర్గంలో బరిలో ఉన్న అభ్యర్థుల భవితవ్యం డిసెంబర్ మూడవ తారీఖున తేలనుంది.



ప్రశాంతంగా పోలింగ్...

- మొరాయించిన ఓటు యంత్రాలు
- పూలు కేంద్రాలు సాగుతున్న పోలింగ్
- సాయంత్రం 5 గంటల వరకు 71.8శాతం పోలింగ్

నవతెలంగాణ-అశ్వారావుపేట

అశ్వారావుపేట నియోజక వర్గంలో సాయంత్రం 5 గంటలు వరకు పోలింగ్ నిర్వహిస్తున్నారు. 5 గంటలకు 71.8శాతం శాతం పోలింగ్ నమోదు అయినట్లు రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.రాంబాబు తెలిపారు. వాస్తవానికి ఈ నియోజక వర్గంలో 4 గంటల వరకే పోలింగ్ అయినప్పటికీ నాలుగు గంటల లోపు పోలింగ్ కేంద్రంలో ఉన్న ఓటర్లుతో పోలింగ్ నిర్వహించాల్సి ఉంది. మాక్ పోలింగ్ కంటే ముందే 12 ఈవీఎంలు మొరాయించాయి. వాటి స్థానంలో కొత్తవి అమర్చారు. పోలింగ్ ప్రారంభం అయ్యాక పలు కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించి, మరమ్మతులు అనంతరం పని చేసినట్లు పలువురు ఏజెంట్‌లు తెలిపారు. పోలింగ్ సరళిని సీపీఐ(ఎం), కాంగ్రెస్ ,బీఆర్ఎస్ అభ్యర్థులు అర్జున్ రావు, జారే ఆదినారాయణ, మెచ్చా నాగేశ్వరరావు లు పరిశీలించారు.

ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

మండలంలో ఎన్నికల వాతావరణం ప్రశాంతంగా ముగిసింది. మండల పరిధిలోని పది గ్రామ పంచాయతీలుకు గాను 20 పోలింగ్ కేంద్రాల్లో మండల ప్రజలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రధాన పార్టీ అభ్యర్థులు అయిన కాంగ్రెస్ అభ్యర్థి జారే అదినారయణ, బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరావు పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటింగ్ ప్రక్రియను పరిశీలించకున్నారు. పోలీస్ శాఖ సిబ్బంది ప్రతి పోలింగ్ కేంద్రానికి తిరుగుతూ పర్యవేక్షించి ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూశారు.

ఓటు హక్కును వినియోగించుకున్న వృద్ధురాలు



నవతెలంగాణ-పాల్వంచ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ఇందిరా కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 57వ బూత్‌లో 105 ఏండ్ల స్వాతంత్ర్య సమర యోధురాలు దాసరి పుల్లమ్మ తన ఓటు హక్కును వినియోగించుకుంది.

నవతెలంగాణ
ఖమ్మం
శుక్రవారం | డిసెంబర్ 01 2023 | www.navatelangana.com

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అభ్యర్థులు

నవతెలంగాణ-వేంసూరు



పోలింగ్ కేంద్రాలలో సీపీఐ(ఎం) అభ్యర్థి మాచర్ల భారతి, బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య, మట్ట దయానంద్, బిజెపి అభ్యర్థి నంబూరి రామలింగేశ్వరరావు ఎన్నికల సరళి పరిశీలించారు. స్థానిక నాయకులను వివరాలలో అడిగి తెలుసుకున్నారు.

పోలింగ్ బందోబస్తును పరిశీలించిన సీపీ

నవతెలంగాణ-ఖమ్మం



అసెంబ్లీ ఎన్నికలు కొనసాగుతున్న నేపథ్యంలో నగరంలోని జిల్లా అటవీశాఖ అధికారి కార్యాలయం, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, శ్రీ రామకృష్ణ విద్యాలయం గుట్టలబజార్, రాజేంద్ర నగర్ స్కూల్, శాంతినగర్ స్కూల్, సెయింట్ జోసెఫ్, మాస్ట్ ఫోర్ట్, నయాబజార్, ఎస్ఆర్ అండ్ బిజి ఎన్ఆర్, డిఆర్డీవో పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ బందోబస్తును పోలీస్ కమిషనర్ వియస్. వారియర్ పర్యవేక్షించారు. సెక్షన్ 144 అమలులో ఉన్నందున పోలింగ్ కేంద్రాల చుట్టూ గుంపులుగా చేరకుండా పోలీస్ సిబ్బందిని అప్రమత్తం చేశారు.

నాయకన్ గూడెంలో ఉద్రిక్తత

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మధ్య ఘర్షణ...

పోలీసుల రాకతో తగ్గిన ఉద్రిక్తత

నవతెలంగాణ-కూసుమంచి



మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో ఒక్కసారిగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు, నాయకుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. నాయకన్‌గూడెం గ్రామంలో గురువారం ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను ప్రభావితం చేస్తున్నారంటూ బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణ చేసుకుంటూ, ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఒక్కసారిగా గ్రామంలో ఉద్రిక్త చోటుచేసుకుంది. ఈ క్రమంలో భారీ ఎత్తున ఇరువర్గాలు ఒక్కసారిగా రాళ్ళు, కర్రలు రవ్వుకున్నారు. దీంతో పోలీస్ వాహనాల అద్దాలు ధ్వంసం అయ్యాయి. ఉద్రిక్తత మొదలైంది నాయకన్ గూడెంలో ఎన్నికల పోలింగ్ జరుతుండగా, పోలింగ్ కేంద్రాల వద్ద రోడ్డుపై ఇరు పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు.పోలీసులు రాకతో.. గ్రామంలో ఘర్షణ వాతావరణం నెలకొన్న తర్వాత పోలీస్ బలగాలు మోహరించి, ఇరు వర్గాలను చెదరగొట్టారు. దింతో ఉధృత తగ్గింది. గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

నేలకొండపల్లిలో ప్రశాంతంగా పోలింగ్

నవతెలంగాణ-నేలకొండపల్లి



నేలకొండపల్లి మండల కేంద్రంలో గురువారం జరిగిన సాధారణ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం ఏడు గంటలకే ప్రారంభమైన పోలింగ్ కొంత మందకోడిగా కొనసాగింది. 10 గంటల వరకు 12 శాతం వరకు పోలింగ్ జరగగా అనంతరం కొంత పుంజుకుంది. మధ్యాహ్నం నుండి పోలింగ్ మరింత వేగం పుంజుకుంది. మధ్యాహ్నం 3 గంటల సమయానికి 65 శాతం పోలింగ్ జరగదు ఎన్నికలు ముగిసే సమయానికి 80 శాతానికి పైగా పోలయ్యాయి. పోలింగ్ ఐదు గంటలకు ముగిసిన ఓటర్లు భారీగా క్యూ లైన్‌లో నిలబడడంతో 7 గంటలకు పైగా పోలింగ్ కొనసాగింది. ఈ సందర్భంగా ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థులు పోలింగ్ సరళని తెలుసుకొనేందుకు పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. వారి ఏజెంట్ల ద్వారా పోలింగ్ జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఓటర్లను పోలింగ్ స్టేషన్లకు తరలించేందుకు ఆయా పార్టీలకు చెందిన శ్రేణులు పోటాపోటీగా ఓట్లు ఫోల్ చేయించుకునేందుకు ఉత్సాహం కనబరిచారు. మండలంలోని భైరవునిపల్లి, ముజ్జుగూడెం, నేలకొండపల్లి, సుద్దేపల్లి, కోరట్లగూడెం గ్రామాలలో అనారోగ్యంతో ఉన్న ఓటర్లను తమ సహాయకుల ద్వారా తరలించే విషయంలో ఆయా పార్టీల శ్రేణులు అత్యుత్సాహం ప్రదర్శించడంతో వారి మధ్య కొంత ఘర్షణ చోటుచేసుకుంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాలను చెదరగొట్టడంతో వివాదం సద్దుమణిగింది. చెదురుమదురు ఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పోలింగ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల అధికారులు, పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

బందోబస్తు మధ్య ప్రశాంతంగా పోలింగ్

- **రాత్రి 8 గంటల దాకా సాగిన పోలింగ్**
- **చిరునోములలో కాంగ్రెస్ కార్యకర్తను కొట్టిన బీఆర్ఎస్ కార్యకర్తలు**
- **ఆళ్ళపాడు లో బొమ్మెర వర్గం, కమల్ రాజు వర్గం బాహా బాహీ**
- **పోలింగ్ సళలని పరిశీలించిన కమల్ రాజు, పాలడుగు భాస్కర్, భట్టి విక్రమార్క**
- **బందోబస్తును పర్యవేక్షించిన ఖమ్మం ఏసీపీ టీ. రవి**
- **రాత్రి 8 గంటల దాకా సాగిన పోలింగ్**

నవతెలంగాణ-బోనకల్



బోనకల్లు మండలంలో రెండు గ్రామాలలో మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. బోనకల్ మండలంలో 40 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం ఏడు గంటల నుంచి పోలింగ్ కేంద్రాలకు భారీగా ఓటర్లు తరిలారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి రెండు గంటల వరకు ఓటర్ల రాక తగ్గింది. రెండు గంటల నుంచి భారీగా ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. మూడు గంటల నుంచి ఓటింగ్ శాతం పెరిగింది. చిరునోముల గ్రామంలో పోలింగ్ కేంద్రంలోని కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో కాంగ్రెస్ కార్యకర్త బీరెల్లి కార్తీక్‌ను బీఆర్ఎస్ కార్యకర్త నిమ్మతోట రవి చితక బాదాడు. దీంతో ఇరు పార్టీ కార్యకర్త మధ్య తోపులాట జరిగింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను అక్కడ నుంచి వెళ్లగొట్టారు. ఆళ్లపాడు గ్రామంలో బీఆర్ఎస్, బొమ్మెర వర్గం పోలింగ్ కేంద్రంలోని తోపులాటకు దిగారు.





ఇరువర్గాలు ఒకరిని ఒకరు నెట్టుకున్నారు. ముష్టికుంట్లలో పోలింగ్ సరలని సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గ అభ్యర్థి బాలుడికి భాస్కర్ పరిశీలించారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క రావినూతల గార్లపాడు తూటికుంట్ల లక్ష్మీపురం గోవిందాపురం గ్రామాలలో పోలింగ్ సరళిని పరిశీలించారు. బోనకల్, రావినూతల, జానకిపురం గ్రామాలలో బీఆర్ఎస్ మధిర నియోజకవర్గం అభ్యర్థి లింగాల కమల్ రాజు పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరళని పరిశీలించారు. రావినూతలతో పాటు పలు పోలింగ్ కేంద్రాలను ఖమ్మం ఏసీపి టీ.రవి పరిశీలించారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు 40 పోలింగ్ కేంద్రాలలోనూ భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. మొత్తం మీద 22 గ్రామాలలోనూ పోలింగ్ ప్రశాంతంగా సాగింది. అయితే 22 గ్రామాలలోనూ ఐదు గంటలకల్లా పోలింగ్ ఎక్కడ ముగియలేదు. మండల వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల్లో రాత్రి 8 నుంచి 9 గంటల వరకు కూడా పోలింగ్ సాగింది. చిరునోముల ఆళ్ళపాడు గ్రామాలలో మినహా ఎక్కడ ఎటువంటి చెదురు మొదలు సంఘటనలు జరగలేదు. కొత్తగా ఓటు వచ్చిన యువతి యువకులు పెద్ద సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వృద్ధులను వికలాంగులను ఆటోలలో మూడు చక్రాలలో పోలింగ్ కేంద్రాలకు కుటుంబ సభ్యులు ఆయా పార్టీల కార్యకర్తలు తరలించారు. కొన్ని గ్రామాలలో వృద్ధులు వికలాంగుల ఓట్లు వేసే విషయంలో ఏజెంట్ల మధ్య ఘర్షణ జరిగింది. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగి ంచుకునేందుకు ఉత్సాహాన్ని చూపించారు.

కాంగ్రెస్ అభ్యర్థి రూ. 2వేలు, బీఆర్ఎస్ అభ్యర్థి రూ.500

కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క ఓటుకు 2000 రూపాయలు చొప్పున పంపిణీ చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు ఆఖరి నిమిషంలో 500 రూపాయల చొప్పున పంపిణీ చేశారు. 30వ తారీకు పోలింగ్ ఉండగా 28వ తారీకు లింగాల కమల్ రాజు అధిష్టానం పార్టీ పండు ఇవ్వలేదని చేతులెత్తేశారు. చివరకు 29 న రాత్రి అతి కష్టం మీద నియోజకవర్గ వ్యాపితముగా ఓటుకు 500 రూపాయల చొప్పున పంపిణీ చేశారు. లింగాల కమల్ రాజు డబ్బు లేదని చేతులెత్తేయటంతో ఆయా గ్రామాలలో ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఏ గ్రామంలో చూసిన ఆ పార్టీ కార్యకర్తలు ముఖంలో కలతప్పింది. చివరకు 29న సాయంత్రం నాలుగు గంటల తర్వాత ఓటు కి 500 రూపాయల చొప్పున పంపిణీ చేస్తున్నట్లు ఆయా గ్రామాల నాయకులకు సమాచారం వెళ్ళింది. దీంతో కొంత తేరుకొని 500 రూపాయలను పంపిణీ చేశారు. అయినా పోలింగ్ కేంద్రాల వద్ద ఆ పార్టీ కార్యకర్తలలో అంతకు ముందు ఉన్న కళ కనిపించలేదు.

5 గంటల తర్వాత కూడా కొనసాగిన పోలింగ్

మండల పరిధిలోని 22 గ్రామాలలోని 40 పోలింగ్ కేంద్రాల్లో సాయంత్రం ఐదు గంటల తర్వాత కూడా పోలింగ్ కొనసాగింది. బోనకల్ ముష్టికుంట్ల రావినూతల గ్రామాలలో రాత్రి 10 గంటల వరకు పోలింగ్ కొనసాగే అవకాశం ఉంది. చిరునోముల, గోవిందాపురం ఎల్, బ్రాహ్మణపల్లి, కలకోట తదితర గ్రామాల్లో రాత్రి 8 నుంచి 9 గంటల వరకు పోలింగ్ కొనసాగే అవకాశం ఉంది. మండల వ్యాప్తంగా ఓటర్లు ఈసారి తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు వెళ్లారు. చిరునోముల గ్రామంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య ఘర్షణ పడి చివరకు కొట్టుకున్నారు. మల్లు భట్టి విక్రమార్క పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

ఉదయం 6 నుండే బారులు తీరిన ఓటర్లు

- **ప్రోలింగ్ కేంద్రాలను సందర్శించిన సండ్ర, రాగమయి**
- **చంద్రుపట్ల 86 పోలింగ్ బూత్‌లో మోరాయించిన ఈవీఎంలు**
- **ప్రశాంతంగా ముగిసిన పోలింగ్**

నవతెలంగాణ-కల్లూరు



అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ముమ్మరంగా పోలింగ్ జరిగింది. గురువారం



ఉదయం ఏడు గంటలకి పోలింగ్ ప్రారంభం కాగా ఓటర్లు ఉదయం 6:30 నుంచే పోలింగ్ బూత్‌లో క్యూ లైన్‌లో నుంచున్నారు. మండలంలో 63 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి 53,430 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఏర్పాటు చేశారు. అన్ని పోలింగ్ బూతుల్లో కూడా ఉదయం 7 గంటలకు పోలీస్ కేంద్రాల వద్దకు చేరుకోట ఓటర్లు చేరుకున్నారు. ప్రతి పోలింగ్ బూత్‌లో ఓట్లు వేసే సమయంలో తీవ్ర జాప్యం జరిగింది. దీంతో ఓటర్లు గంటల తరబడి క్యూ లైన్‌లో నిలబడాల్సి వచ్చింది.

జిల్లా పరిషత్ వారి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 14 పోలింగ్ బూతులు 1400 ఓటర్లు ఉండటంతో ఉదయం 7 గంటల నుండి పోలింగ్ నుంచే వరకు కూడా క్యూలైన్లో బారులు తీరి ఉన్నారు. ఆ పోలింగ్ బూత్ లో పోలింగ్ బూత్ అయ్యేసరికి రాత్రి 7:00 వరకు కొనసాగవచ్చునని అధికారుల అంచనా వేస్తున్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో యువత ఓటు వేసేందుకు ఓటు వేసేందుకు మొగ్గు చూపారు. ప్రతి గ్రామంలోను కొత్తగా ఓటు వచ్చిన యువతీ, యువకులు ఓటు హక్కు వినియోగించుకోవడానికి హైదరాబాదు నుండి గ్రామాలకు తరలివచ్చారు. గతంలో ఏ పోలింగ్‌లో కూడా ఈ విధంగా యువత ఓటు వేయడానికి ఉత్సాహం చూసిన దాఖలాలు లేవు. కొత్త ఓటర్లు ఎవరివైతే మొగ్గు చూస్తారు వారి వైపే గెలుపులు ఉండవచ్చున్నని రాజకీయ విశ్లేషణ అంచనా వేస్తున్నారు. డబ్బు పంపిణీలో కూడా ప్రధాన పార్టీలు పోటీపడి పంపిణీ చేశారు. ఈసారి ఎన్నికల్లో డబ్బు ప్రవాహం ఉంటుందా ఉండదని ఓటర్ నాడీ అంతుపట్టకుండా ఉంది. ఏ పార్టీకి పడుతున్నాయి అనేది కూడా అంచనాలకు అందక ఎవరికి వారే తమకే మెజార్టీ వస్తుందని అంచనా వేస్తున్నారు. గెలుపు ఓటమిలపై కూడా లక్షల్లో పందాలు కాసినట్టు సమాచారం. రెండు ప్రధాని పార్టీల అభ్యర్థులు అన్ని విధాలుగ పోటీపట్టంతో ఎవరికి వారే తమకు మెజార్టీ వస్తుందని అంచనాలు వేసుకుంటున్నారు. మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

86 పోలింగ్ బూత్ లో మోరాయించిన వీవీఎం

మండల పరిధిలోని చంద్రు పట్ల గ్రామంలో ఏర్పాటుచేసిన 86వ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ప్రారంభంలోనే వివిఎం మోరాయించడంతో గంట గంటకు పైగా పోలింగ్ నిలిచిపోయింది. దీంతో సెక్టార్ ఆఫీసులకు సమాచార ఇవ్వటంతో వెంటనే స్పందించి వివిఎం వినియోగంలోకి తీసుకువచ్చారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అభ్యర్థులు

అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న పోలింగ్ సరళని బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య, కాంగ్రెస్ అభ్యర్థి మట్టరాగమయి వేరువేరు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలిక జరుగుతున్న తీరును వారు అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు.



ప్రశాంతంగా పోలింగ్

నవతెలంగాణ- ఎర్రుపాలెం

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి గురువారం జరిగిన ఎన్నికలు మండలంలో ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటల నుండి ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగింది. కొన్ని పోలింగ్ స్టేషన్ల పరిధిలో మధ్యాహ్నం వరకు పోలింగ్ మందకొడిగా కొనసాగగా రెండు గంటల నుంచి భారీగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క మండలంలోని జమలాపురం, రేమిడిచర్ల, కొత్తపాలెం, ఎర్రుపాలెం, మీనవోలు తదితర గ్రామాల్లోని పోలింగ్‌స్టేషన్లను సందర్శించి ఓటింగ్ సరళని అడిగి తెలుసుకున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమలరాజు ఎర్రుపాలెం, రేమిడిచర్ల, మీనవోలు గ్రా మాల్లో పోలింగ్ బూత్‌లను సందర్శించి ఓటింగ్ సరళిని నాయకులను అడిగి తెలుసుకున్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ రేమిడిచర్ల, రామాపురం తదితర గ్రామాల్లో పోలింగ్ సరళిని పరిశీలించారు.వెంకటాపురం గ్రామంలోని 249వ పోలింగ్ బూత్‌లోని ఈవీఎం కొంత సేపు మొరాయించడంతో అక్కడ ఓటింగ్ ఒక గంట ఆలస్యంగా మొదలైంది, ఎర్రుపాలెం, ఇనగాలి గ్రామాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల మధ్య స్వల్ప ఘర్షణలు జరిగాయి. ఇరు పార్టీల నాయకులు సర్ది చెప్పి ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు సహకరించారు.మండల వ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా స్థానిక ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు.



ఖమ్మంరూరల్ : అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఖమ్మంరూరల్ మండలంలో గురువారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటలు దాటిన తరువాత కూడా కొనసాగింది. కామంచికల్‌లో ఉదయం ఈవీఎంలు సాంకేతిక లోపం వల్ల మొరాయించాయి. అరగంట తరువాత కొత్త ఈవీఎంను ఏర్పాటు చేశారు. కొత్త ఈవీఎంలో అధికారులు పోలింగ్ కొనసాగించారు. ఆరెంపులలోని ఓ పోలింగ్ బూత్‌లో ఓటు వేస్తుండగా ఈవీఎం కిందపడి మొరాయించింది. సాంకేతిక నిపుణుడు వచ్చి దాన్ని మరమ్మతులు చేసి పోలింగ్ కొనసాగించారు. అరగంట సేపు పోలింగ్‌కి అంతరాయం ఏర్పడింది. పాలేరు నియోజకవర్గంలో ఉదయం 9 గంటలకు 12.54 శాతం, ఉదయం 11 గంటలకు 23.64 శాతం, మధ్యాహ్నం 1 గంటలకు 44.98 శాతం, మధ్యాహ్నం 3 గంటలకు 66.17 శాతం నమోదు కాగా, సాయంత్రం 5 గంటలకు 73.13 శాతం పోలింగ్ నమోదు అయింది. కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండలంలోని రెడ్డిపల్లి, పల్లెగూడెం, పోలేపల్లి, గోళ్లపాడులోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎంపీ నామా నాగేశ్వరరావు మండలంలోని తల్లంపాడు గ్రామంలో పోలింగ్‌ను పరిశీలించారు.బీఎస్పీ అభ్యర్థి అల్లిక వెంకటేశ్వరరావు, గూడురుపాడులో ఓటు హక్కు వినియోగించుకున్నారు. వైరా సీపీఐ(ఎం) అభ్యర్థి భూక్య వీరభద్రం మండలంలోని కస్నాతండాలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.



పెనుబల్లి : పెనుబల్లి మండలంలో రాత్రి 8 గంటల వరకు 80 శాతం వరకు పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. లింగగూడెం, కోండ్రుపాడు, గణేష్ పాడు, లంకపల్లి గ్రామాల్లో ఈవీఎంలు మొరాయించడంతో రాత్రి 11 గంటల వరకు ఓటింగ్ నడిచే అవకాశం కనబడుతోంది. బిఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య, కాంగ్రెస్ అభ్యర్థి మట్టా రాగమయి మండలంలో అన్ని పోలింగ్ బూత్‌లలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. పెనుబల్లి మండలంలో ఇరు పార్టీలకు ఓటర్లు నిశ్శబ్ద ఓటింగ్ వేశారు. 46 వేల ఓట్లు ఉన్నాయి. పెనుబల్లి మండలంలో అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ మధ్య హోరాహోరీగా ఓట్ల శాతం పోలైనట్లు తెలుస్తోంది.



కల్లూరు : మండల పరిధిలోని ఎర్ర బంజర గ్రామంలో వివిఎంలు స్లోగా పని చేయటంతో పోలింగ్ రాత్రి 8 గంటల వరకు నడిచింది. రాత్రి 7 గంటల సమయంలో కూడా సుమారు వందమందికి పైగా వారి ఓటు హక్కు వినియోగించుకోవడానికి లైన్‌లో గిరిజన మహిళలు నిలబడి ఉన్నారు. అదే విధంగా చెన్నూరు, కల్లూరు మరికొన్ని గ్రామాల్లో పోలింగ్ శాతం పెరగడంతో పాటు వివిఎస్‌లు స్లోగా పనిచేయటమే ప్రధాన కారణమని అధికారులు అంటున్నారు.

సత్తుపల్లిలో పోలింగ్ ప్రశాంతం

- ప్రశాంతంగా జరిగిన ఎన్నికల ప్రక్రియ
- సత్యంపేటలో ఓటర్లు ఉదయం పోలింగ్‌ను బహిష్కరించారు- మధ్యాహ్నం నుంచి ఓట్లేశారు



నవతెలంగాణ-సత్తుపల్లి

సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో గురువారం సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం ఓటర్లు 2,43,118 మంది ఉండగా ఇందులో పురుషులు 1,18,885, మహిళలు 1,24,225 ఉన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో ....పోలయ్యాయి. సత్తుపల్లి పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా ఏసీపీ బొజ్జా రామానుజం, సీఐ మోహన్‌బాబు పర్యవేక్షణలో ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద స్థానిక పోలీసులు, కేంద్ర బలగాలు కట్టుదిట్టమైన బందోబస్తును నిర్వహించారు. సత్తుపల్లి పట్టణంతో పాటు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద 144వ సెక్షన్‌ను అమలు చేశారు. ఉదయం 7 గంటల నుంచే ఓటుహక్కును వినియోగించుకొనేందుకు ఓటర్లు బారులు తీరారు. మధ్యాహ్నం 1:00 గంట వరకు పోలింగ్ కేంద్రాలు కిక్కిరిసి ఉన్నాయి. మధ్యాహ్నం 2:30గంటల నుంచి పోలింగ్ సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. ఓటేందుకు వచ్చిన ఓటర్లు 5గంటల వరకు క్యూలైన్లలో ఉన్న వారికి అనుమతించి పోలింగ్ కేంద్రాలకు గేట్లు వేశారు. రాత్రి 8:30 గంటల వరకు పోలింగ్ జరిగింది. బేతుపల్లిలో పోలింగ్ నత్తనడకన జరిగింది. ఇక్కడ ఈవీఎంలు మొరాయించాయి.

ఉదయం పోలింగ్‌ను బహిష్కరించారు- మధ్యాహ్నం నుంచి ఓట్లేశారు

సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లి పంచాయతీ పరిధిలోని సత్యంపేటలో అక్కడి ఓటర్లు ఉదయం పోలింగ్ కేంద్రాలకు వెళ్లకుండా బహిష్కరించారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం లేదని, గ్రామాన్ని పంచాయతీగా ఏర్పాటు చేయాలని అక్కడి ఓటర్లు డిమాండ్ చేశారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు గ్రామానికి చేరుకొని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఓటర్లు మధ్యాహ్నం నుంచి పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటుహక్కును వినియోగించుకున్నారు.

పోలింగ్ కేంద్రాల సందర్శన

నవతెలంగాణ-ముదిగొండ

మండలంలోని 25 గ్రామ పంచాయతీలలో 55 పోలింగ్ స్టేషన్లో పరిధిలో గురువారం అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ నిర్వహించారు. చెదరుముదురు ఘటనలు మినహా మండలంలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ముదిగొండ, కమలాపురం, బాణాపురం పోలింగ్ కేంద్రాలను బారాస, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు లింగాల కమల్‌రాజు, మల్లు భట్టి విక్రమార్క సందర్శించి పోలింగ్ సరళను పరిశీలించారు. చిరుమర్రిలో అత్యధికంగా 90% పోలింగ్ జరిగింది. మండలంలో వివిధ గ్రామాలలో జరిగిన పోలింగ్ ప్రక్రియ మొత్తం 78 నుంచి 80% వరకు పోలింగ్ జరిగినట్లు సెక్టర్ అధికారులు తెలిపారు. మండలంలో ఈసారి ఓటు హక్కును వినియోగించుకుందుకు ఓటర్లు ఆసక్తి చూపలేదు. ఉదయం నుండి పోలింగ్ ప్రక్రియ మందకొడిగా కొనసాగింది. మండలంలో 48,156 ఓటర్లు ఉండగా సుమారు 40 వేల ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో పోలింగ్ సరళను చూస్తే హస్తం గుర్తుకే ఆధిక్యత మెండుగా కనిపిస్తున్నాయి. బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల ఓటర్లపై ధన ప్రభావం చూపించలేకపోవటంతో ఆ ఓటర్లు సిపిఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్‌కు క్రాస్ ఓటింగ్ జరిగినట్లు తెలిసింది.





కామేపల్లి : మండలంలోని పండితాపురం గ్రామంలో పోలింగ్ కేంద్రం వద్ద కార్యకర్తలు, ఓటర్లతో ఇల్లందు బిఆర్ఎస్ అభ్యర్థి భానోత్ హరిప్రియ మాట్లాడారు. ఈ సందర్భంగా ఓటర్లు కార్యకర్తలు గెలుపు మనదే అని అనడంతో అభ్యర్థి ఆనందం వ్యక్తం చేశారు.

పోలింగ్ కేంద్రాల వద్ద కోరం కనకయ్య

పోలింగ్ కేంద్రాల వద్ద మండలంలోని పండితపురం గ్రామంలో కోరం కనకయ్య ఓటర్లు, కార్యకర్తలతో మాట్లాడారు. మండలంలో 36 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల ఓటింగ్ కొనసాగేందుకు ఏడు గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా ఈవీఎంలు మోరాయించడంతో గంట ఆలస్యంగా అక్కడక్కడ ప్రారంభమయ్యాయి. ఇదే కాకుండా మండలంలో కొన్ని ప్రాంతాల్లో మధ్యాహ్నం పూట ఈవీయంలు గంట రెండు గంటలు మోరాయించడంతో ఓటర్లు ఇబ్బందులు పడ్డారు



మండలంలో పోలీస్ భారీ బందోబస్తు

ఎన్నికల సందర్భంగా సీఐ తిరుపతిరెడ్డి, ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. మండలంలో 144 సెక్షన్ అమల్లో ఉన్నందున విస్తృతంగా పర్యటించి ఎక్కడికి అక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులతో భారీ బందోబస్తు నిర్వహించారు.

చెన్నూరులో ప్రధాన పార్టీల మధ్య ఘర్షణ

నవతెలంగాణ- కల్లూరు

మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య గురువారం పోలింగ్ సందర్భంగా ఒక రెండు పార్టీల నాయకులు నెట్టుకోవటంతో తోపులాట జరిగింది. బిఆర్ఎస్ పార్టీ వారు మెడలో కండవాలు వేసుకొని తిరగడంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది వారి మెడలో కండవు తీయకపోతే మేం కూడా కాంగ్రెస్ కండవలు వేసుకుంటామని చెప్పి కాంగ్రెస్ పార్టీ వారు కూడా కండవాలు వేసుకున్నారు దీంతో ఇరు పార్టీల మధ్య ఘర్షణ జరిగింది. ఒకరికొకరు నెట్టుకోవడంతో అక్కడే ఉన్న పారా ఫోర్స్ జోక్యం చేసుకొని ఇరు పార్టీలను చెదరగొట్టారు.

పీఎల్‌జీఏ వారోత్సవాలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-చర్ల

ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం (పి ఎల్ జి ఏ) 23 వ వార్షికోత్సవాలను డిసెంబర్ 02 నుండి 08 వరకు విప్లవోత్సాహంతో జరుపుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అల్లూరి సీతారామరాజు జిల్లాల డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్ పిలుపునిచ్చారు. ఆ మేరకు గురువారం పాత్రికేయులకు లేక విడుదల చేశారు. అందులో ముఖ్యంగా వర్గ పోరాటంలో గెరిల్లా యుద్ధంలో భాగస్వామ్యం కండి, శత్రువు కొనసాగిస్తున్న విప్లవ ప్రతిఘాతుక సూరజ్ కుండ్ వ్యూహాత్మక దాడిని ఓడించండని ఆ లేఖలో పిలుపునిచ్చారు. డిసెంబర్ 02 అనగానే ప్రజల రాజ్యాధికారం కోసం విప్లవ ప్రజలు చేత నిర్మితమైన ప్రజా యుద్ధం ప్రజా విముక్తి గెరిల్లా ఆవిర్భావ దినం. దోపిడి, అనిసివేతల నుండి శత్రువు చేస్తున్న విధ్వంసం నుండి ప్రజల మాన ప్రాణాలను ఆస్తులను కాపాడడానికి దోపిడి బానిసత్వం నుండి ప్రజలను విముక్తి చేసిన సాహసోపేత ఘటనలు, విజయాలు గుర్తుకొస్తాయి. ఈ డిసెంబర్ 02 నాటికి మన పి ఎల్ జి ఏ కు 23 ఏండ్లు నిండుతాయి. పిఎల్‌జిఏ 23 వ వార్షికోత్సవాన్ని డిసెంబర్ 02 నుండి 08 వరకు అటవీ,మైదాన, పట్టణ ప్రాంతాలల్లో పిఎల్‌జి ఏ వార్షికోత్సవ సంబరాలను విప్లవ ఉత్సాహంతో ఘనంగా జరుపుకోవాలని డివిజన్ కమిటీ పిలుపునిస్తుంది. గత సంవత్సర కాలంగా విప్లవ ప్రతిఘాతుక సూరజ్ కుండ్ వ్యూహాత్మక దాడిలో భాగంగా శత్రువు మన పార్టీ పిఎల్‌జిఏ పై ప్రజలపై చేసిన దాడుల నుండి కాపాడుకుంటూ శత్రు బలగాలను సాహసోపేతంగా ప్రతిఘటిస్తూ అసువులు బాసిన వీర గెరిల్లాలకు, బూటకపు ఎన్కౌంటర్లలో, విద్రోహుల దుర్ఘటనల్లో, అనారోగ్యాలతో అసువులు బాసిన అమర వీరులందరికీ ప్రజలకు డివిజన్ కమిటీ తలవంచి వినమ్రంగా విప్లవ జోహార్లు అర్పిస్తుంది.


ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం (PLGA) 23 వ వార్షికోత్సవాలను 2023 డిసెంబర్ 02 నుండి 08 వరకు విప్లవోత్సాహంతో జరుపుకుందాం!
వర్గ పోరాటంలో గెరిల్లా యుద్ధంలో భాగస్వామ్యం కండి.!

దేశ, రాష్ట్రాలలో పాసిస్ట్ ప్రమాదం ముంగిట్లో ఉన్నది. కనీసం ప్రజాస్వామిక హక్కులు రాజ్యాంగ హక్కులు కూడా కాలరాయబడుతున్నాయి. సంపద కొద్ది మంది చేతుల్లో గుట్టలుగా పోగుబడుతుంది. అసమానతలు తీవ్రంగా పెరుగుతున్నాయి. నిరుద్యోగం, పేదరికం పెరిగింది. ఉద్యోగ భద్రత లేకుండా పోతున్నది. ప్రజలపై కేంద్ర, రాష్ట్ర పాలకులు రోజు రోజుకు ఆర్థిక, సామాజిక రాజకీయ, సైనిక దాడులకు దిగుతున్నారు. అనేక ఆర్థిక భారాలు మోపుతున్నారు. ఇవాళ సామ్రాజ్యవాదం బడా పెట్టుబడిదారీ విధానం బడా భూస్వామ్య విధానం ప్రజలను దోసుకుంటున్నాయి. వీటికి వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని కొనసాగిస్తుంది మావోయిస్టు పార్టీ ప్రజా విముక్తి సైన్యం పి ఎల్ జి ఏ తప్ప మరొకటి లేదు. ఇవాళ కేంద్ర, రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ,బిజెపి పార్టీలు జిల్లాల్లో ఉన్న భూస్వామ్య శక్తులతో కలిసి ప్రజల భూములను కార్పొరేట్ కంపెనీలకు స్వదేశీ, విదేశీ, బహుళ జాతి కంపెనీలకు అప్పనంగా అప్పగిస్తున్నాయి. భారత విప్లవోద్యమాన్ని పార్టీని గ్రామ రాజ్యాధికారాన్ని నిర్మాణాలను కాపాడుతు పి ఎల్ జి ఏ యోధులు అంకితభావంతో పోరాడి ఎన్నో త్యాగాలు చేశారు. వీరికి ప్రజల పట్ల ఉన్న అంకితభావం, ప్రజల మాన ప్రాణాలను జల్ జంగిల్ జమీన్ లను కాపాడుతున్న అమర పిఎల్‌జిఏ గెరిల్లా బిడ్డల గొప్పతనాన్ని చాటి శత్రువు వీరి త్యాగాలను ఎత్తి పడుతూ ప్రజలు పి ఎల్ జి ఏ వార్షికోత్సవాలను డివిజన్ వ్యాప్తంగా జరుపుకోవాలని పిలుపునిస్తున్నాం. డిసెంబర్ 02 అంటే ప్రజల హృదయాలలో చిరకాలం గుర్తుండిపోయే రోజు డిసెంబర్ 02 సమాజంలో మనిషిని మనిషి దోసుకునే వ్యవస్థ అంతమయి భూమిలేని నిరుపేదలకు భూమి పొందే మంచి రోజులు కోసం తమ శ్రమకు తగ్గ ప్రతిఫలం పొందే క్షణం కోసం నిరంతరం పోరాడి తమ ప్రాణాలను త్యాగం చేస్తున్న పిఎల్‌జిఏ యోధుల అమరత్వాన్ని ఎత్తి పాడుదాం. నేటికి సాగుతున్న సామ్రాజ్యవాద దళారి, నిరంకుశ పెట్టుబడిదారుల భూస్వామ్య, వ్యతిరేక పోరాటాలను తొలి తరం నుండి నేటి విప్లవకారుల వరకు కేంద్ర కమిటీ పోలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ కటకం. సుదర్శన్, కా. అనిత , కా. రాజేష్ , కా. అశోక్, మాచర్ల లక్ష్మి, మాచర్ల పోచన్న, రాజన్న వీరి త్యాగాలు వర్గ పోరాటానికి సజీవ సంతకం. వారి ఆదర్శాలను ఉనికి పుచ్చుకొని వారి త్యాగాల వారసత్వాన్ని కొనసాగించాలని డివిజన్ విప్లవ ప్రజలకు మావోయిస్టు డివిజన్ కమిటీ పిలుపునిస్తున్నాం. ప్రజా విముక్తి పి ఎల్ జి ఏ పోరాడుతున్న నూతన ప్రజాస్వామిక దీర్ఘకాలిక ప్రజా యుద్ధంలో ప్రజలు అందరూ పి ఎల్ జి ఏ లో భాగస్వాములై పోరాడినప్పుడే జల్ జంగిల్ జమీన్ ఆత్మగౌరవం. అటవీ సంపదలపై, ఖనిజ సంపదపై సంపూర్ణ అధికారం లభిస్తుంది. మనం పి ఎల్ జి ఏ లో చేరినప్పుడే ఈ దోపిడీ సమాజాన్ని కూలదోసి నిజమైన ప్రజాస్వామిక రాజ్యాన్ని నిర్మించగలం. పి ఎల్ జి ఏ లో యువతీ, యువకులు విద్యార్థులు, ఉపాధ్యాయులు, బుద్ధి జీవులు, కార్మిక, కర్షక, పీడిత ప్రజలకు పిలుపునిస్తున్నాం అని ఆయన లేఖలు పేర్కొన్నారు.

మొరాయించిన ఈవీఎంలు

- పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అభ్యర్థులు

నవతెలంగాణ-కొణిజర్ల



అసెంబ్లీ ఎన్నికలు గురువారం మండలంలో ప్రశాంతంగా ముగిసాయి. 27 గ్రామ పంచాయతీల్లో 60 అధికారులు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో తనికెళ్ళ గ్రామంలో ప్రత్యేకంగా మహిళల కోసం, చిన్నగోపతి గ్రామంలో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం 48,826 ఓటర్‌లు ఉన్నారు. వీరిల పురుషులు 23,798, మహిళలు25,027 మంది ఉన్నారు. పల్లిపాడు గ్రామంలోని 172 పోలింగ్ కేంద్రంలో గంటపాటు ఈవీఎం మొరాయించడంతో అధి కారులు కొత్త ఈవీఎంని తెప్పించి పోలింగ్ నిర్వహించారు. తనికెళ్ళ, కొణిజర్ల పోలింగ్ కేంద్రాలను బీఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వరరావు, వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్‌లు పరిశీలించారు. కాంగ్రెస్ అభ్యర్థి రాందాస్‌నాయక్ పల్లిపాడు సీంగరాయపాలెం ఆంజనాపురం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. తనికెళ్ళలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి కొణిజర్ల మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించేందుకు వచ్చిన బీఆర్ఎస్ అభ్యర్థి మదన్ లాల్ స్థానిక కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు. ఐదుగంటలు దాటినా తర్వాత లోపలికి ఏలా వెళతారాని అడగడంతో స్థానిక ఎన్నికల సిబ్బంది జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి బీఆర్ఎస్ అభ్యర్థి మదన్ లాల్‌ని పోలింగ్ కేంద్రంలోకి వెళ్లేందుకు అనుమతి ఇచ్చారు. ఈ పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ ఎంపిడివో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఈ దఫా ఎన్నికలు పరిశీలిస్తే మండల ప్రజలు మార్పు కొరుకున్నట్లు కనిపించింది. ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

అమెరికా నుంచి వచ్చి ఓటు వేసిన సముద్రాల మనోజ్ఞ

వైరాటౌన్ : వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు నివాసి సముద్రాల మనోజ్ఞ అమెరికా నుంచి వచ్చి తన ఓటు హక్కును వినియో గించుకున్నారు. గురువారం తెలంగాణలో జరిగిన శాసనసభ ఎన్నికల నేపథ్యంలో తన ఓటు హక్కును వినియోగించుకోవాలనే ఆకాంక్షతో ఇండియా వచ్చి తన ఓటు హక్కును వైరా మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. ఈ సందర్భంగా సముద్రాల మనోజ్ఞ మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, ప్రతి ఒక్క పౌరుడు తన బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటుఎంతో విలువైందని ఆమె తెలిపారు.

పోలింగ్ ప్రక్రియను పరిశీలించిన సీఐ

పినపాక : పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఓటర్లను ప్రలోభాల గురి చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఈ బయ్యారం సీఐ శివప్రసాద్ హెచ్చరించారు. గురువారం పినపాక మండలంలో ఈ బయ్యారం, ఎల్చిరెడ్డిపల్లి పోలింగ్ కేంద్రాలతో పాటు పలు పోలింగ్ కేంద్రాలను ఆయన కేంద్ర బలగాలతో కలిసి పరిశీలించారు. కొత్త వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. గుంపులు గుంపులుగా తిరగవద్దని ఆయన ఓటర్లను కోరారు. పలు ఇళ్లను సైతం ఆయన స్వయంగా తనిఖీ చేశారు. ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి భయం లేకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఎన్నికల జరిగేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని గ్రామస్తులకు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువకులకు సూచించారు.

మండలంలో 89.57 శాతం ఓటింగ్

పశాంత వాతావరణంలో అసెంబ్లీ ఎన్నికలు

నవతెలంగాణ-ఆళ్ళపల్లి



మండలంలో మొత్తం ఓటర్లు 8681 ఉండగా గురువారం జరిగిన పినపాక నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల్లో మండల వ్యాప్తంగా 9 పోలింగ్ కేంద్రాలు, 11 పోలింగ్ స్టేషన్‌లలో కలిపి మొత్తం 7776 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. దాంతో ఆళ్ళపల్లి మండలంలో పోలింగ్ శాతం 89.57గా నమోదైంది. పురుషులు మొత్తం 4372 మందికి 3919 మంది ఓటర్లు ఓటు వేశారు. దాంతో పురుషుల ఓటింగ్ 89.63 కాగా, మహిళలు మొత్తం 4309 మందికి 3857 మంది ఓటర్లు ఓటు వేసి 89.51 శాతం ఓటింగ్ నమోదు చేశారు. అలాగే ఆళ్ళపల్లి మండలంలో పినపాక నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ వివరాలు ఎన్నికల ప్రత్యేక అధికారులు స్థానిక ఎంపీడీవో, ఎంపీఓ ఎం.రామారావు, బి.శ్రీనివాసరావు తెలిపిన వివరాలు బూత్‌ల వారిగా ఇలా ఉన్నాయి.. 11వ నెంబర్ రామాంజిగూడెం గ్రామం పోలింగ్ స్టేషన్ లో మొత్తం ఓట్లు 915 ఉండగా అందులో 400 మంది పురుషులు 414 మంది మహిళలు ఓటు వేశారు. మొత్తం ఓటు వేసిన వారు 814 మంది కాగా ఓటింగ్ శాతం సుమారు 88.96శాతం నమోదు అయింది. మండలంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ శాతం సుమారు 89.57గా నమోదైంది. ఇదిలా ఉంటే పీఎస్25 పెద్ద వెంకటాపురం పోలింగ్ స్టేషన్‌కు ఓటు వేయడానికి బూసరాయి గ్రామం నుండి వచ్చిన మహిళ వరుసలో ఉండి స్పృహ తప్పి పడటంతో సకాలంలో స్థానిక వైద్యాధికారి అర్వపల్లి రేవంత్ ప్రథమ చికిత్స అందించగా ఆ మహిళ తిరిగి వచ్చి ఓటు వేసి వెళ్లడం జరిగింది. దాంతో పాటు రామాంజిగూడెం 11వ పోలింగ్ స్టేషన్ లో ఓటింగ్ యంత్రం మొరాయించడంతో ఉదయం పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది.

గూడెంలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

- పోలింగ్ ముగిసే సమయానికి 64.70 శాతం ఓటింగ్
- పాల్వంచలో 9 గంటల వరకు పోలింగ్
- రేగళ్లలో వనమాకు నిరసన సెగ

నవతెలంగాణ-పాల్వంచ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏకైక జనరల్ నియోజకవర్గం అయినా కొత్తగూడెంలో గురువారం ప్రశాంతంగా ఎన్నిక ముగిశాయి. ఉదయం 7 గంటలకు మందకోడిగా ప్రారంభమైన ఓటింగ్ క్రమంగా వేగవంతమైంది. ఓటింగ్ చివరి సమయంలో ఓటర్లు అధికంగా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. పోలింగ్ ముగిసే సమయానికి నియోజకవర్గంలో పోలింగ్ శాతం పెరిగింది. 4 గంటల వరకు ఓటింగ్ కేంద్రంలో ఉండే ఓటర్లకు ఓటు వేసే అవకాశాన్ని కల్పించారు. పాల్వంచలో రాత్రి 9:00 వరకు పోలింగ్ జరిగింది. ఓటింగ్ సరళి చూస్తే ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ నియోజకవర్గంలో మందకోడిగా సాగింది. మొదటి రెండు గంటల తర్వాత ఉదయం 9 గంటలకు కేవలం 5.85 శాతం మాత్రమే పోలయ్యాయి. ఉదయం 11 గంటలకు 18.76% మధ్యాహ్నం ఒంటిగంటకు 33.51%, మధ్యాహ్నం 3 గంటలకు 49.70% పోలింగ్ నమోదయింది. పోలింగ్ ముగిసే సమయానికి ఐదు గంటలకు నియోజకవర్గంలో పోలింగ్ శాతం 64.73 నమోదు కాగా ఒకటి రెండు శాతం పెరిగే అవకాశాలు కనిపి స్తున్నాయి. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా పాల్వంచలోని ఇందిరా ప్రియదర్శిని పోలింగ్ కేంద్రం 70లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వర్లు పాతపాల్వంచలోని ప్రాథమిక పాఠశాలలో కేంద్రంలో, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి జలగం వెంకట్రావు లక్ష్మీదేవి మండలం శ్రీ రామచంద్ర డిగ్రీ కాలేజీలో తన ఓటును వినియోగించుకున్నారు. పాత పాల్వంచలోని 77, 78, 79, 80 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ వేసే దగ్గర వెల్తురు సరిగా లేకపోవడంతో ఓటర్లు గుర్తును గుర్తించేందుకు ఇబ్బందులు పడ్డారు. పాల్వంచ పట్టణ పరిధిలోని మంచి కంటి నగర్ పాలకోయతండా వాసులు సుజాతనగర్ మండల పరిధిలోని



బేతంపూడి, కోయగూడెం, పాత సర్వారం గ్రామాల పార్టీల నేతలు ఓటుకు నోటు ఇవ్వలేదని ఓటు వేయడానికి నిరాకరించి నిరసన తెలిపారు. మధ్యాహ్నం వరకు ఓటింగ్‌లో పాల్గొనలేదు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరావు ఇంటిముందు ఓట్ల కోసం డబ్బులు ఇవ్వలేదని ధర్నా చేశారు. ఆయన రేగళ్ల మండలంలో పోలింగ్ సర్వే పరిశీలించేందుకు వెళితే ఓటర్లు ఇంత కాలం మీరు సమస్యలు కనిపించలేదా ఎందుకు వచ్చావని నిలదీశారు. దీంతో కొంతసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా శ్రీరామచంద్ర డిగ్రీ కాలేజ్ నియోజకవర్గ రిసెప్షన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత పోలింగ్ సామగ్రి తీసుకోవడంలో పాటించవలసిన జాగ్రత్తలపై రిటర్నింగ్ అధికారికి పలు సూచనలు, సలహాలు చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా మెటీరియల్ తీసుకోవాలని ఆదేశించారు. ఎస్పీ వినీత్ పాల్వంచలోని గట్టయ్య గూడెం ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రంలో ఆకస్మిక తనిఖీ చేశారు. మొత్తం మీద నియోజకవర్గంలో ఓటింగ్ ప్రశాంతంగా ముగిసింది.

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

నవతెలంగాణ-జూలూరుపాడు

అసెంబ్లీ ఎన్నికల్లో అత్యంత కీలక ఘట్టంమైన ఓటింగ్ చదురు మదురు ఘటనల మినహా జూలూరుపాడు మండలంలో ప్రశాంతంగా ముగిసింది. మండల ప్రజలు తమ తీర్పును ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. ఎన్నికల సంఘం పోలింగ్ కోసం విస్తృత ఏర్పాటు చేసింది. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేకమైన దృష్టి సాధించింది. మండలంలో ఉదయం 7 గంటల నుండి ప్రజలు ఓట్లు వేయడానికి పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లలో బారులు తీరారు. మండలంలో సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కార్యక్రమం పూర్తయింది. మండలంలో 82శాతం పోలింగ్ నమోదయిందని అధికారులు తెలిపారు. వైరా నియోజకవర్గంలో బరిలో ఉన్న అభ్యర్థుల భవితవ్యం డిసెంబర్ మూడవ తారీఖున తేలనుంది.